# మన ప్రజావాణి

manaprajavaani.net

Follow us on :

సమగ్ర తెలుగు దిన పత్రిక








తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 313 మంగళవారం , నవంబర్ 11 , 2025 , పేజీలు -12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad


# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

- కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత
- 8మంది మృతి..పలువురికి గాయాలు
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ముమ్మరంగా గాలింపు చర్యలు





2లో



## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

**హైదరాబాద్, నవంబర్ 10:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. మిగతా2లో...



## నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

- 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్
- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**పాట్నా, నవంబర్ 10:** బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోను న్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోట ములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. మిగతా2లో...

## మాయమైన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం



2లో

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

- గడువులోగా విచారించని స్పీకర్
- మరోమారు సుప్రీం గడప తొక్కిన బిఆర్ఎస్



**న్యూఢిల్లీ,నవంబర్10:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని మిగతా2లో...

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 10:** శంషాబాద్ విమానా శ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దు తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యా లతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో మిగతా2లో...



## ఎర్రకోట వద్ద పేలుడు ఘటన

### - ఆరా తీసినా ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబర్ 10:** ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ప్రధాని మోదీ ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు, ఈ పేలుడు ఘటనకు సంబంధించిన వివరాలను దిల్లీ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సాయంత్రం 6.52 గంటలకు ఓ వాహనం ఎర్రకోట సమీపంలోని రెడ్ సిగ్నల్ వద్ద వచ్చి మిగతా2లో...

## అందెశ్రీ మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం



**అమరావతి,నవంబర్10:** ప్రముఖ తెలుగు సాహితీవేత్త, గేయ రచయిత అందెశ్రీ మరణం బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ మిగతా2లో...

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

### - ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్



**హైదరాబాద్, నవంబర్ 10:** భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం

మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

- ఆధారాలతో ఇసికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్
- చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, నవంబర్ 10:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మిగతా2లో...

# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

**న్యూఢిల్లీ, నవంబర్ 10:** దేశ రాజధాని దిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయ పడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో దిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయ అని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

# మాయమైన మనిషి అందెశ్రీ





**హైదరాబాద్, నవంబర్ 10:** మనిషిన్న వాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు. అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్టానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎలాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎలాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు.

# అందెశ్రీ మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)



జయ కేతనం' రచించి తెలంగాణ చరిత్రలో ఆయన చిరస్మరణీయంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అందెశ్రీ గారి ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థించారు. అందెశ్రీ హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆయన రచనా ప్రస్థానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొంటుం దని తెలిపారు. గొర్రెల కాపరిగా, భవన నిర్మాణ కూలీగా జీవితం మొదలుపెట్టి అక్షర యాత్ర చేశారని అన్నారు.

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు.

# నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు. తొలి దశలో మాదిరిగా ఈ దిశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకో నున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి.

# ఎర్రకోట వద్ద పేలుడు ఘటన

(మొదటి పేజీ తరువాయి)

ఆగిందని, ఆ వెంటనే పేలుడు సంభవించిందని తెలిపారు. పేలుడు ధాటికి పలు వాహనాలకు మంటలు అంటుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. మరికొంత మంది గాయపడినట్లు చెప్పారు. దేశ రాజధాని నగరం దిల్లీలో ఎర్రకోట సమీపంలోని ఓ కారులో జరిగిన పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన దిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను అమిత్ షాకు కమిషనర్ వివరించారు. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను హోంమంత్రి ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఈ ఘటన తీవ్ర బాధాకరమని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై సమగ్రమైన, వేగవంతమైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై దిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. పేలుడు జరిగి కొందరు మృతిచెందినట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ పేలుడు ఎలా జరిగిందో, దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనేదానిపై పోలీసులు, ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేయాలని కోరారు.

# మరో పది కార్పోరేషన్లకు డైరెక్టర్లు

**● ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

ఒక్కో కార్పొరేషన్‌కు దాదాపు 15 మంది చొప్పున డైరెక్టర్లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. తెదేపాతోపాటు జనసేన, భాజపా నేతలకు కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రాధాన్యత ఇచ్చిం ది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు, ఎస్సీ కమిషన్, మైనార్టీ కమిషన్, లేబర్ వెల్ఫేర్‌బోర్డు, కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కోమటి/కళింగ, వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు, దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ, ముదలియర్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్, సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం జాబితాను విడుదల చేసింది.

# విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించుకుంటున్నామని చెప్పారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఛైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెకర్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని సీఎం కొనియాడారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ పక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు.

# మా గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు వేయండి

- ప్రజా సమస్యల వేదిక కు 14 దరఖాస్తులు. అందాయి
- అర్హులైన అందరికీ అభివృద్ధి పథకాలు అందుతాయి
- కమిషనర్ ఎన్ రామారావు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఈ రోజు పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జె ఆర్ ఎస్)కార్యక్రమం లో వృద్ధాప్య పెన్షన్లు, బర్త్ %డ% డెత్ సర్టిఫికెట్లు, కొత్తగా రోడ్లు మంజూరు వంటి పలు సమస్యలపై మొత్తం 10 దరఖాస్తులు రాగా అందులో బర్త్ %డ% డెత్ సర్టిఫికెట్లు కొరకు-7, పెన్షన్ లు కొరకు-2, మరియు కొత్తగా రోడ్డు మంజూరు కొరకు -1 దరఖాస్తులు అందినవి అని కమిషనర్ నడిపేన రామారావు తెలియజేశారు. ముఖ్యంగా జాతీయ రహదారి నుంచి కోసంగిపురం మరియు అడవి కొత్తూరు గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు లేక ప్రజలు ఆసుపత్రులకు వెళ్ళుటకు మరియు ప్రయాణాలు చేయుటకు వీలు లేకుండా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కావున జాతీయ రహదారి నుంచి పై గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు వేసి ప్రజల ఇబ్బందులను తొలగించమని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మరియు గతంలో టిడ్కో ఇండ్ల మంజూరు కొరకు ప్రజలు చెల్లించిన పైకం విషయంలో ఉన్న అనుమానాలపై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్క రించడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ వారు తెలియజేసారు.

# చినంచలలో ప్రజా ఉద్యమం - రచ్చబండ కార్యక్రమము జరిగింది...

- పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు
- జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి ఆధ్వర్యంలో కార్యక్రమం..









ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస మండలం చినంచల గ్రామంలో ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమం భారీ ఎత్తున జరిగింది.. వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ సీధిరి అప్పలరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలకోసం నిత్యం పాటుపడతామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసిపి శ్రేణులు డాక్టర్ ఎస్ అప్పలరాజు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రభుత్వం మెడికల్ కాలేజీలు వేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఉద్యమములో భాగంగా ఇక్కడ సంతకాలు సేకరణ జరిగింది.

# అందెశ్రీ అందరివాడు హుస్నాబాద్ లో ఘన నివాళి ప్రముఖుల సంతాపం

- ఆయనచిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
- అంబేద్కర్ చౌరస్తాలో జేపీసీ, జన జాగృతి కళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో సంతాప సభ



**హుస్నాబాద్ నవంబర్ 10 (ప్రజావాణి):**దళిత బహుజన వాగ్గేయ కారుడు అందెశ్రీ పండిత పామరులందరినీ తన పాటలతో అలరించాడని, తను నిజమైన ప్రజా కళాకారుడని ప్రముఖులు కొనియాడారుప్రసిద్ధ కవి అందెశ్రీ హఠాత్ మరణానికి చింతిస్తూ సోమవారం నాడు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జేపీసీ, జన జాగృతి కళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నసిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ అందెశ్రీ మరణం తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటు అన్నారు. అక్షర జ్ఞానం లేకుండా తన అపారమేధస్సుతో సామాజిక చైతన్యాన్ని కలిగించే పాటలను అందించాడని గుర్తు చేశారు.సింగిల్ విండో ఛైర్మన్ బోలిశెట్టి శివయ్య మాట్లాడుతూ తన పాటలతో అంతరించిపోతున్న మానవతా విలువలను కాపాడాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందెశ్రీని సముచితంగా గౌరవించిందని తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ ప్రజా కవి, ప్రకృతి కవి అందేశ్రీ అని,తన కవిత్వం లో మట్టి వాసనలతో కూడిన శ్రమైక జీవన సౌందర్యం ఉంటుందని అన్నారు. ఉన్నత చదువులు చదవకపోయినా సాహితి లోకంలో అక్షర ఆయుధం గా నిలిచిన సాహితి శిఖరం అందే శ్రీ అని అన్నారు. మానవత్వం కరువైన ఈ రోజుల్లో మానవత్వాన్ని మించినది లేదని యువత కు పిలుపు నిచ్చారు.మాజీ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ మనిషిలో ఘనీభవించిన మానవీయ కోణాన్ని అందెశ్రీ స్పృశించాడని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనజాగృతి అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్, నాయకులు కోహెడ కొమురయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వద్దేపల్లి వెంకటరమణ, వలువోజు రవీందర్, ముడిక మల్లయ్య,ఎండి హసన్, బీసీ ఐక్య వేదిక నాయకులు మార్క అనిల్ గౌడ్, బత్తుల చంద్రమౌళి, గడిపే బాలయ్య,బుర్ర భాగ్య, ముత్యాల సంజీవరెడ్డి, నాంపల్లి సమ్మయ్య,మెతుకు కొమురయ్య, మెతుకు లక్ష్మణ్,ఎనగందుల లక్ష్మినారాయణ, గట్టు రాములు బత్తుల రవి, వాల నవీన్, ఇజ్జగిరి అనిల్, గట్టు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి జిల్లా కలెక్టర్



**ప్రజావాణి పెద్దపల్లి నవంబర్ 10:**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్షసంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి. వనజాతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎం.డి.షజానా భేగం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ధర్మారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కె. మల్లయ్య సర్వే నెంబర్ 723 లోని ఎకరం 39 గుంటల భూమి భూ భారతి ఆన్ లైన్ నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పెద్దపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మదన వెంకట రమణమ్మ తన భర్త మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, తనకు ఇప్పటివరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన శంకరయ్య తన కుమారులు తనను పోషించడం లేదని , తనను ఆదుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో ధర్మారం కు రాస్తూ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకుపరీక్ష ఫీజు చెల్లించినతన వేతన డబ్బులు నుండి రూ.1,41,025 ల మొత్తం చెల్లించిన

- కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమార్
- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి



**హుస్నాబాద్ నవంబర్ 10 (ప్రజావాణి):**కరీంనగర్ పార్లమెంట్ పరిధి లోని సిద్దిపేట జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.జిల్లా విద్యార్థులకు తన వేతన డబ్బులు నుండి రూ.1,41,025 ల మొత్తం చెల్లించిన బండి సంజయ్.పరీక్ష ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ హైమావతి కి అందజేసిన సిద్దిపేట బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి.మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.1,41,025 మొత్తాన్ని చెల్లించారు. ఈ మేరకు బిజెపిమాజీ జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి , బీజేపీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు భూక్యా సంపత్ నాయక్ బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నీలం దినేష్,సాయికిరణ్ లు జిల్లా కలెక్టర్ ను కలిసి పరీక్షా ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికి ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు ఇటీవల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయం తీసుకొని, ఆమేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారని తెలిపారు. అధికార వర్గాలు తెలియజేసిన ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట జిలాల్లో 1,118 మంది 10వ తరగతి విద్యార్థులున్నారనీ, వీరందరికీ పరీక్ష ఫీజు కోసం కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ తన వేతన డబ్బులు నుండి రూ.1,41,025ల మొత్తాన్ని చెల్లించడం జరిగిందన్నారు.బండి సంజయ్ కుమార్ అందజేసిన మొత్తా న్ని చెక్ రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారేనని, . వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పరీక్ష ఫీజుల విషయంలో ఇబ్బంది పడకూ డదనే ఉద్దేశంతో బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తాన్ని భరించి,వారికి చేయూతనిచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి బిజెపి కరీంనగర్ పార్లమెంట్ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# అనుమతి లేని ల్యాబ్ లు, అర్హత లేని ల్యాబ్ టెక్నీషియన్లు

- అవసరం లేకున్నా పరీక్షల పేరుతో అందిన కాడికి దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్, ల్యాబ్స్.



**ప్రజవాణి రామగుండం నవంబర్ 10:**పారిశ్రామిక ప్రాంతంలో అనుమతిలేని ల్యాబ్స్ పైన అర్హత లేని టెక్నీషియన్స్ పైన వెంటనే సంబంధిత %ణడవీనూ% అధికారులు చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు లేకుండా ప్రైవేట్ హాస్పటల్లో ఏదో ఒక మూలన రక్త మూత్ర ఇతర పరీక్షల పరికరాలను ఏర్పాటు చేసుకొని అర్హత లేని టెక్నీషియన్స్ తో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వేలల్లో పరీక్షల పేరుతో డబ్బులు దండుకుంటున్నారని వారు ఆరోపించారు.పారిశ్రామిక ప్రాంతంలో ఏదైనా అనారోగ్యంతో హాస్పిటల్ కి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఒకప్పుడు ఏదైనా వ్యాధి వస్తే సంబంధిత మందు గోలీలు ఇచ్చి పంపేవారని కానీ ఇప్పుడు ఎవరైనా హాస్పిటల్ కి వెళ్తే అవసరం లేకున్నా రక్త మూత్ర మరియు రక్త కణాల పరీక్షలు చేయించుకోవాలని పేషెంట్లను భయభ్రాంతులకు గురిచేసి పరీక్షల పేరుతో వేల రూపాయలు దండుకుంటున్నా గాని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం అన్నారు. అంతే కాకుండా ఈ పరీక్షలు చేసే వ్యక్తులకు కనీస విద్యా అర్హత యం ళ్ టీ గాని డీఎంల్టి కానీ ఉండాలి అలా అర్హత గల టెక్నీషియన్ ఎవ్వరు కూడా ల్యాబ్ లలో పని చేయడం లేదని హాస్పటల్ యాజమాన్యాలే తక్కువ జీతాలకు వారికి తెలిసిన వారిని బంధువులను మిత్రులను టెక్నీషియన్స్ గా పెట్టుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇటువంటి హాస్పటల్ యాజమాన్యాలపై సంబంధిత వ్యక్తులపై టెక్నీషియన్స్ పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో, ఎంపీ ఓ కు ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానం..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 10:** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ నూతనంగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో అభినవ్ అలాగే ఎంపీఓ సూర్యకాంత్ రెడ్డి కి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవీందర్, ఉపాధ్యక్షులు జయ బాలరాం, వడ్ల మారుతి, పోచారం మాజీ సర్పంచ్ మొగులయ్య, తక్కడపల్లి సాయిలు, బుర్నాపూర్ సాయిలు, కాసులాబాద్ అంజయ్య, కాటేపల్లి సాయిలు ఎంపీడీవో, ఎంపీ ఓ కు ఘనంగా శాలువతో సన్మానం చేశారు..

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన అభినందనీయం...!

- లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్



**రాయికల్:నవంబర్ 10 (ప్రజావాణి)** :నిరుపేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ సహకారం అభినందనీయమని లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్ బాబు అన్నారు.సోమవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నీటి వినియోగ సౌకర్యార్థం 1000 లీటర్ వాటర్ ట్యాంక్,పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్,డిసి మ్యాకల రమేష్,ఆడెపు రాంప్రసాద్ ల సహకారంతో మూడు బస్తాల అటుకుల బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు.రాబోయే కాలంలో లయన్స్ క్లబ్ సేవలను ప్రభుత్వ పాఠశాలల్లో మరింతగా విస్తృతంగా అందించాలన్నారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో డయాబెటిక్ పై ప్రజలకు అవగాహన కల్పించి డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ కుమార్,కోశాధికారి బెక్కం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య, ఉపాధ్యక్షులు వాసం స్వామి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యడి మహిపాల్ రెడ్డి,కాటిపెల్లి రాంరెడ్డి,ఆడెపు రాంప్రసాద్,సుదవేణి మురళి,నిమ్మల వెంకట్ రెడ్డి,ఎలిగేటి అనిల్,కట్ల నర్సయ్య,పారిపెల్లి శ్రీనివాస్, సాంబారు శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,ఉపాధ్యాయులు పొన్నం రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ముగ్గురు అరెస్ట్ టాస్క్ ఫోర్స్ దాడిలో4క్వింటాళ్ల స్వాధీనం



**కొమ్మురం బీం ఆసిఫాబాద్ జిల్లా:**చింతలమనేపల్లి మండలం గూడెం గ్రామం వద్ద జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తూన్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు వివరాలు

1. జునుగారి సంజీవ్ s/o హనుమయ్య, బాలాజీ అంకోడా టీ ఎస్ 20 8076 నంబర్ ఎక్సెల్ బైక్‌పై 1.3 క్వింటాళ్లు పీడీఎస్ బియ్యం రవాణా చేస్తూ పట్టుబడ్డాడు.
2. చెండే మహేష్ s/o బక్కయ్య, కుష్ణపల్లి టీ ఎస్ 20 1087 నంబర్ ఎక్సెల్ బైక్‌పై 1.5 క్వింటాళ్లు పీడీఎస్ బియ్యం రవాణా చేస్తూ పట్టుబడ్డాడు.
3. కొట్రంగి రామయ్య s/o రాజుమేర, కుష్ణపల్లి టీ ఎస్ 20 %దీ% 3840 నంబర్ ఎక్సెల్ బైక్‌పై 1.2 క్వింటాళ్లు పీడీఎస్ బియ్యం రవాణా చేస్తూ పట్టుబడ్డాడు.

మొత్తం 4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం 3 ఎక్సెల్ బైక్స్‌ను స్వాధీనం చేసుకుని చింతలమనేపల్లి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు.జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఐపీఎస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారులకు ఉద్దేశించిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజు కంధూరి, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్, కానిస్టేబుళ్లు విజయ్, రమేష్ హోంగార్డు శేఖర్ లు పాల్గొన్నారు

# నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక చేయూత



**రాయికల్:నవంబర్ 10(ప్రజావాణి) :**రాయికల్ పట్టణానికి చెందిన పల్లికొండ లత అను నిరుపేద మహిళ కూతురు వివాహ నిమిత్తం ఆర్థిక సహాయం కోరగా జమాతే ఇస్లామీ రాయికల్ శాఖ (మజీద్ కమిటీ) ఆధ్వర్యంలో పరమత సహనంతో మానత్వాన్ని చాటుతూ 10వేల రూపాయలు నగదు అందజేశారు.ఈ సందర్భంగా జమాతే ఇస్లామి అధ్యక్షులు షంషీర్ మరియు మజీద్ కమిటీ అధ్యక్షులు సోహెల్ లు మాట్లాడుతూ... మనషులందరు ఒక్కటేనని, కష్టాలలో ఉన్నప్పుడు మానవత్వంతో సహాయం చేయడానికి ముందుకు వచ్చి సహాయం చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నయీం,మసూద్, ఇంతియాజ్,అఖిల్ తదితరులు పాల్గోన్నారు.

# ఉల్లాస్ శిక్షణతో సంపూర్ణ అక్షరాస్యత గ్రామ సంఘంగా మారాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా** సిర్పూర్ టి మండలం ఆదర్శ మండల సమాఖ్య లో ఉల్లాస్ అక్షర వికాసం వయోజన విద్యా అవగాహన కార్యక్రమం ద్వారా ప్రతి వివో సంఘం అక్షరాస్యత యువ సంఘంగా మారాలని ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఓరుగల్లు మహా సమాఖ్య సీనియర్ సిఆర్పిలు కవిత, భారతి గ్రామ సంఘాల లీడర్లకు వివోఏ లకు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఆర్పీలు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో నిరాక్ష రాస్యుల్ని గుర్తించి 100% శాతం అక్షరాస్యత సాధించేలా గ్రామ సంఘం సభ్యురాలు, మండల సమాఖ్య సభ్యురాలు కృషి చేయాలని సూచించారు. చదువుకుంటే కలిగే లాభాలు, చదువు లేకపోతే కలిగే నష్టాలు సమస్యల, గురించి వివరించి వారికి చదువుతో పాటు సంతకాలు కూడా వారికి రావాలని తెలియజేశారు. మహిళలకు చదువు ప్రాముఖ్యత గురించి తెలిపారు. గ్రామ సంఘాల వారి పాత్ర ఏమిటి, మండల సమాఖ్య బాధ్యత ఏమిటి అని చార్ట్ రూపకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య లీడర్లు జి. రాజేశ్వరి అధ్యక్షురాలు, సిహెచ్ పద్మ కార్యదర్శి, కే మమత కోశాధికారి, వివో లీడర్స్, సీసీలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు

# అందెశ్రీకి అక్షర కన్నీటి నివాళి



**రాయికల్:నవంబర్ 10(ప్రజావాణి) :**తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" రచయిత, ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణ వార్తతో సాహిత్య రంగం విషాదంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కన్నీటి నివాళు లర్పించారు.పాఠశాల ప్రాంగణంలో అందెశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ.... అందెశ్రీ రచనలు తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకమని,ఆయన కలం ద్వారా తెలంగాణ ఆత్మ, సంస్కృతి ప్రతిధ్వనించిందని పేర్కొన్నారు.అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ" గీతం తెలంగాణ ప్రజల్లో గౌరవం, స్వాభిమానం కలిగించిందని అన్నారు. విద్యార్థులు ఆయన సాహిత్య వారసత్వాన్ని స్మరించుకుంటూ,తెలంగాణ స్ఫూర్తిని తమలో నింపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా పాట మూగబోయింది

- బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



తెలంగాణా రచయిత, కవి అందె శ్రీ కి జోహార్లు అర్పించిన బీజేపీ నేలకొండ పల్లి మండల కమిటీ ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సోమవారం తెలంగాణా మూగబోయిందని, వారికీ బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీ ఘనమైన నివ్వాళ్ళు అర్పిస్తుందని అన్నారు, అందెశ్రీ లేని లోటు తీర్చలేనిదని అన్నారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాని ప్రత్రిక ప్రకటన ద్వారా తెలియచేశారు, వారి పాటలు జయ జయ జయహే తెలంగాణా,మాయమైపోతున్నడమ్మా.. మనిషన్నవాడు అనే పాటలు ఎంతో ప్రశద్ధి కేక్కాయని అన్నారు, వారు అక్షరానికి దూరంగా పెరిగినా సహజసిద్ధమైన ప్రతిభతో అగ్రశ్రేణి కవిగా, తెలంగాణ రాష్ట్ర గేయ రచయితగా ఎదిగిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు, ప్రకృతిని గురువుగా చేసుకుని, తెలంగాణ ఆత్మను పలికించిన ఆయన పాటలు, కవిత్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాని అన్నారు సంతాపం తెలిపినవారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల నాయకులు సయ్యద్ మోహినూద్దీన్, పిట్టల సూరిబాబు, గుండెపోంగు క్రాంతి, గడ్డం వెంకటేశ్వర్లు, బానోత్ శ్రీనివాసరావు, సూరేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ల

# వంకాయలపాటి సుగుణమ్మ కు నివాళులర్పించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**సోమవారం చింతకాని మండలం పరిధి లోని నాగులవంచ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వంకాయల పాటి సత్యనారాయణ మాతృమూర్తి , కామ్రేడ్ వంకాయలపాటి సుగుణమ్మ (92) భౌతిక కాయాన్ని సందర్శించి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మంకెన రమేష్, గురజాల హన్మంతరావు, వంకాయలపాటి లచ్చయ్య , శివ , కొమ్మినేని వెంకటేశ్వర్లు , సామినేని బాబురావు, అప్పారావు, నెల్లూరి రమేశ్ , కోపూరి నవీన్, కొల్లి బాబు, పువ్వాళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని, తనకు రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌజింగ్ కి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి కొండి రేఖ, తాను ఇంటర్ చదివి, కంప్యూటర్ కోర్సు చేసినట్లు, అవుట్ సోర్సింగ్ లో ఏదేని ఉద్యోగం ఇప్పించా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం డిఆర్డీవో, పిడి మెప్మా, జిల్లా ఉపాధి అధికారులకు తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఏన్కూరు మండలం, ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి, తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ కు రాస్తూ నిబంధన ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మధిర మండలం నాగవరప్పాడు కు చెందిన వాడకుప్పలా నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించారని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచర్యకు కలెక్టర్ ఆదేశించారు.నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని అప్పయ్య, తన కుమారుల నుండి మనోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి
- ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి
- వ్యతిరేక వార్తలు, గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన, ఎఫ్రీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుల పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు.ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు.ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ లాభసాటి పంట

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పంట సాగుపై సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఆయిల్ పామ్ సాగు లాభసాటి పంట అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆధునికీకరణ, మారుతున్న సాంకేతిక ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాన్ని దృఢంగా, లాభదాయకంగా మార్చే అవగాహన రైతులకు కల్పించాలన్నారు. రైతులు వరి, వరి నుండి పత్తి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నట్లు, ప్రకృతి వైపరిత్యాలు, ఆకాలవర్షాలు, కోతులు, చీడపీడల సమస్యలతో నష్టాల పాలు అవుతున్నారని అన్నారు. వైవిధ్య పంటల వైపు రైతులు మళ్లడానికి చాలా ఆలోచన చేస్తారన్నారు.నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ దిగుబడి ఎక్కువగా వస్తుందని, మార్కెట్ లో డిమాండ్ ఉండి, మంచి రేటు వస్తుందని, సమస్యలు తక్కువగా వుంటాయని, లేబర్ ఖర్చు తక్కువని అన్నారు.ఒకసారి పంట వేస్తే 30 సవత్సరాల పాటు కల్పతరువు లా దిగుబడి ఇస్తుందని అన్నారు.దేశంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ఆయిల్ పామ్ ఆవశ్యకత ఉంటే, ప్రస్తుతం 2 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల సాగు మాత్రమే జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుండి ఆయిల్ పామ్ దిగుమతికి ఏటా 70 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అదే పంట డిమాండ్ ను బట్టి మన దగ్గరే సాగుచేస్తే, దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు.రాను రాను ఆయిల్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని, డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు వైరా నియోజకవర్గంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారని, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో కొంత వెనుకబడి ఉందని తెలిపారు. వరి నుండి ఆయిల్ పామ్ సాగుకు వెళ్లే విధంగా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందని, డ్రిప్, ఏడాదిపాటు నిర్వహణకు సహకరిస్తుందని కలెక్టర్ అన్నారు. దిగుబడి 4వ సంవత్సరం నుండి వస్తుందని,అప్పటి వరకు అంతరపంటల ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. సాగులో సమస్యలు పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జిల్లాకు ఈ సంవత్సరం 14500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పటికే 7 వేల పైచిలుకు లక్ష్యం సాధించినట్లు అన్నారు. ప్రతి సహకార సంఘ డైరెక్టర్ 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని, రైతులను చైతన్య పరచి, లాభసాటి ఆయిల్ పామ్ పంట వేసేలా ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు ఆయిల్ పామ్ సాగు విశిష్టతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, వ్యవసాయ సహకార సంఘాల డైరెక్టర్లు, ఉద్యానవన, సహకార శాఖల అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయని జుక్కల్ యూత్ ఫోరం కలెక్టర్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేత...



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 10:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులతో ప్రజలు త్రివ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా జుక్కల్ యూత్ ఫోరం సభ్యులు సాయికర్ణ జాదవ్ సోమవారం రోజున కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికి కలిసి వినతి పత్రం అందజేశారు.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించి పనులను త్వరలో ప్రారంభించాలని ఆయన కోరారు.

# నాటి మంత్రి అప్పలరాజు అండతో సోషల్ మీడియ పేరుతో అరాచకాలు చేశారు..

- సర్దార్ గౌతు లచ్చన్న పై తప్పుడు ప్రచారం చేశారు
- పలాస లోని సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని వివాదాల్లోకి నెట్టారు..
- అంతేకాకుండా సీనియర్ ఎమ్మెల్యే గౌతు శివాజీ ను టార్గెట్ చేశారు..
- ఆనాటి ప్రతిపక్ష నేత నేటి ఎమ్మెల్యే గౌతు శిరీష పై అసభ్య కర వ్యాఖ్యలు తో కన్నీరు పెట్టించారు..
- 2021 లో స్థానికపోలీస్ స్టేషనలో పిర్యాదు చేశాను
- ఈ ఫిర్యాదు పై సోమవారం సివిల్ జడ్జి కోర్టుకు హాజరు అయ్యను.
- తగ్గేది లేదు న్యాయము జరిగే వరకు పోరాడుతా..
- ఈ సందర్భంగా మీడియాతో జిల్లా అధికార ప్రతినిధి పీరు కట్ల విఠల్ స్పష్టము








**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ఆనాటి మంత్రి డాక్టర్ అప్పలరాజు అండతో సోషల్ మీడియాలో అసభ్యకర తప్పుడు ప్రచారం చేశారు..ఆనాడే కాశీబుగ్గ లోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాను.స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న పై తప్పుడు ప్రచారం చేశారు. అలాగే సీనియర్ ఎమ్మెల్యే గౌతు శివాజీ పై కూడా తప్పుడు ప్రచారం చేస్తూ మాట్లాడారు.. అక్కడితో ఆగకుండా గౌతు కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తూ మాట్లాడారు..అంతే కాకుండా ఆనాటి ప్రతిపక్ష నేత నేటి ఎమ్మెల్యే గౌతు శిరీష పై ఇప్పటికి సోషల్ మీడియాలో అసభ్యకర తప్పుడు ప్రచారం చేస్తూ మాట్లాడారనీ తెలుగు దేశము పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పీరు కట్ల విఠల్ అన్నారు..ఆకృత్యాలకు అడ్డుకట్ట వేయాల్సిందే మంత్రిగా తన అధికారాన్ని అప్పలరాజు దుర్వినియోగం చేశారు పోలీసులపై ఒత్తిళ్లు తెచ్చి 2021లో ఆ కేసు రిఫర్ ఈ విషయమై న్యాయస్థానంలో పోరాటం స్పష్టతనిచ్చిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ ..గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోనూ ఇటు పలాస నియోజకవర్గం సోషల్ మీడియా చేసినటువంటి అరాచకాలు అంతా ఇంతా కదని, ముఖ్యంగా ఆ సమయంలో మంత్రిగా వ్యవహరించిన అప్పలరాజు అండతో పెట్రేగిపోయారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్‌రావు అసహనం వ్యక్తం చేశారు. 2021లో ఈ అంశమై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆ కేసు విచారణలో భాగంగా సోమవారం స్థానిక సివిల్‌జడ్జి కోర్టులో హాజరై మీడియాతో పలు అంశాలను వెల్లడించారు. సోషల్‌మీడియా పేరిట కొంతమందిని అప్పలరాజు పెంచిపోషించారని, వారిచే అరాచకాలు చేయించారని మరోమారు ఆరోపించారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ప్రజల పక్షాన పోరాటం చేస్తే ఆమె పైన, దివంగత స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న, ఈ ప్రాంతం నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవ చేసిన గౌతు శ్యామసుందర శివాజీలను టార్గెట్ చేస్తూ అత్యంత జుగుప్సాకరంగా సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు పెట్టారని గుర్తుచేశారు. ఓ మహిళ అని కూడా చూడకుండా గౌతు శిరీషపై అసభ్యకరంగా.. అశ్లీల పదజాలాన్ని వినియోగించడాన్ని తప్పుపడుతూ ఓ బాధ్యత కలిగిన పౌరునిగా ఈ తరహా దుశ్చర్యలకు అడ్డుకట్ట వేయాలని తాను బలంగా కోరుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పలుమార్లు మీడియా సమావేశాలను ఏర్పాటు చేసి హితవు పలికినప్పటికీ వారి పంథా మారలేదన్నారు. దీంతో 2021 ఆగస్టులో కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా పుక్కళ్ల లక్ష్మణ్‌తో పాటు మరి కొంతమంది ఈ తరహా దుశ్చర్యలకు పాల్పడినట్లు చెప్పారు. అయితే ఆనాడు మంత్రిగా తన అధికారాన్ని అప్పలరాజు ఉపయోగించి పోలీసులకు ఒత్తిళ్లకు గురిచేశారని ఆరోపించారు. ఈ క్రమంలో ఆ కేసును రిఫర్ చేశారని చెప్పారు. తప్పు చేసినవాడు ఎంతటివాడైనా శిక్షకు గురవ్వాల్సిందేనని, ఇదే తన అభిమతమని పేర్కొన్నారు. చట్టంపైన, ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం కలిగిన వ్యక్తిగా... న్యాయస్థానాలపై నమ్మకమున్న వ్యక్తిగా తన బాధ్యతను నెరవేరుస్తానన్నారు. అయితే పలాస కోర్టు నుంచి తనకు సమన్లు అందాయని, తాను 2021లో వైసీపీ సోషల్‌మీడియా వ్యక్తులపై పెట్టిన కేసును పోలీసులు రిఫర్ చేశారని, అయితే ఇందులో కొనసాగుతారా లేదా విరమించుకుంటారా అని కోర్టు ప్రశ్నించినట్లు చెప్పారు. ఇటువంటి అరాచకాన్ని నియంత్రించాల్సిన ఆవశ్యకత ఉందని, తాను కొనసాగుతానని జడ్జి ఎదుట స్పష్టంచేసినట్లు వెల్లడించారు. వచ్చే నెల రెండో తేదీన ప్రొటెస్టేషన్ చేస్తూ పిటిషన్ వేయనున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరఫున తమ అధినాయకత్వం ఎంతో హుందాగా సోషల్‌మీడియాను నడిపించారన్నారు. అయితే అందుకు విరుద్ధంగా అప్పలరాజు తన ఇష్టారీతిన సోషల్‌మీడియాను నడిపి.. వైరిపక్షాల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు పన్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ తరహా ఆకృత్యాలను నియంత్రించాల్సిన బాధ్యత ఉందని, ఖచ్చితంగా భవిష్యత్తులో నియంత్రించాల్సిన ఆవశ్యకత ఉందనే ఉద్దేశంతోనే ఈ కేసులో తాను కొనసాగుతానని పీరికట్ల స్పష్టం చేశారు.

# ఘనంగా కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ జన్మదిన వేడుకలు



**కోరుట్ల, నవంబర్ 10 ప్రజా వాణి)** కోరుట్ల పట్టణం లో సోమవారం రోజున కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంత రాజం ఆధ్వర్యంలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపఅధ్యక్షులు ముక్కెర రాజేష్,చిట్యాల సందీప్ ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,వెంకటేశ్వర దేవాలయం డైరెక్టర్ దివాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,కొంతం నవీన్, సాయి,విజయ్ తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాల నిరోధానికి కృషి





**రాయికల్:నవంబర్ 10 (ప్రజావాణి) :** బాల్యవివాహాలు లేని భారతదేశమే లక్ష్యంగా “బేటి బచావో.... బేటి పడావో” కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సఖీ కేంద్రం సైకో సోషల్ కౌన్సిలర్ గౌతమి,ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి లు పేర్కొన్నారు.సోమవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర,బాలికల,ఉర్దూ) పాఠశాలలలో విద్యార్థులందరికి బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బందులు,భవిష్యత్తులో వారు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు,కుటుంబ వ్యవస్థలో బాలికలకు కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ........అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు,అబ్బాయిల వివాహ వయస్సు 21 సంవత్సరాలు నిండి ఉండాలని లేనిపక్షంలో ఆ పెళ్ళికి హాజరైన ప్రతి ఒక్కరు కూడా శిక్షకు అర్హులని,రెండు సంవత్సరాల జైలుశిక్ష,లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. నేడు సమాజంలో బాలికలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని,ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు హెల్ప్ లైన్ నెంబర్ లకు కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098,మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్1930 దివ్యాంగులం మరియు వయోవృద్ధులు టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీపతి రాఘవులు,ఏపీఎం నరహరి,ఉపాధ్యాయ బృందం,లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పని చేద్దాం: వజ్రేష్ యాదవ్

- మూడుచింతలపల్లి లో ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవం



**శామీర్ పేట/ నవంబర్ 10 ( ప్రజా వాణి) :** మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్దమర్రి, లక్ష్మాపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రైతులు ఎంత కష్టపడి పండించిన తమ ధాన్యాన్ని దళారులకు ఇవ్వద్దని, ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని విగ్రహించాలని చెప్పారు. అదనంగా 500 బోనస్ వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశ్, మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, నాయకులు బండి జగన్నాథం, వంగ లక్ష్మారెడ్డి, విష్ణు గౌడ్, బసవ రెడ్డి, రాజేంద్రప్రసాద్ గౌడ్, బాల్ నరసింహ, సహకార సంఘం డైరెక్టర్ నరసింహ గౌడ్, నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్, గోపి, జయల పాండు, వెంకట్ రెడ్డి , తుంకి వెంకటేష్ లక్ష్మణ్, శ్రవణ్ కుమార్ గుప్తా, ఆకుల నాగేష్, రైతు సంఘం సభ్యులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు..

- కుటుంబ సభ్యులతో కలిసిఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానం..





**మన ప్రజావాణి జుక్కల ఆర్సి ప్రతినిధి నవంబర్ 10:** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో గల గుడాల్వర్ సవిత ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారురాలు గుడాల్వర్ సవిత గారిని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జుక్కల్ నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు..అయితే ఇప్పుడు మన జుక్కల్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణ దశల్లో ఉన్నట్లు తెలిపారు..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని చెప్పారు.. జుక్కల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు నియోజకవర్గంలో ఒక్క పూరి గుడిసె కూడా లేకుండా ప్రతీ ఒక్కరికీ పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నదే తన ఆశయం అని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పునరుద్ఘాటించారు..ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జుక్కల్ మాజీ ఎమ్మెల్యే...



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 10:** కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సురేందర్ నాయక్ రాథోడ్ కూతురి వివాహ వేడుకల్లో సోమవారం కామారెడ్డి లో గల ఫంక్షన్ హాల్ లో వివాహ మహోత్సవంలో భాగంగా నూతన వధూవరులకు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అక్షింతలు వేసి ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు నిండాలని, దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండిపోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట జుక్కల్ మండల అధ్యక్షులు రాజు, మాజీ సర్పంచ్ కిషన్ పవర్, రమేష్ ప్రతినిధులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు..

# మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దు

- తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్..






**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ కోరారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉందని, మత్తు పదార్థాలు, ఆన్ లైన్ బెట్టింగ్ తో కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని పోలీస్ సిబ్బంది (%ూశీశ్రీఱఛవ జూవతీంశీఅఅవశ్రీ%)కి సీఐ సూచించారు.మత్తు పదార్థాలు,ఆన్లైన్ బెట్టింగ్ ల నిర్మూలన ప్రజలందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ల్లో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్,ఎస్సై రేణికుంట సాయికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితోపాటు ప్రజలతో కలిసి గంజాయి,మత్తు పదార్థాలు నిర్మూలించడంలో మన ఊరు మన బాధ్యత అనే గోడపత్రికలను ఆవిష్కరించారు.అనంతరం సీఐ సదన్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను నిర్ణయించే యువత మత్తు పదార్థాల బారినపడకుండా ఉండేందుకు సరఫరాదారులు ,ఉత్పతిదారులపై ఉక్కుపాదం మోపే దిశగా ముందుకు వెళ్తున్నమన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించిన అమ్మిన,రవాణా చేసిన,సాగుచేసిన,ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన, ఇతరులతో ఆడించిన తమ దృష్టికి తీసుకురావాలని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.మండలంలోని ఆయా గ్రామాలకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ లను కేటాయించామని గ్రామంలో జరిగే కదలికలపై వారికి తగు సమాచారం అందిస్తూ సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు.మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను సీఐ కోరారు.యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉందని,మత్తు పదార్థాలు,ఆన్లైన్ బెట్టింగ్ తో కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని పోలీస్ సిబ్బందికి సీఐ సూచించారు. మత్తు పదార్థాలకు లోన్ కాకుండా ఎప్పటికప్పుడు పాఠశాల విద్యార్థులకు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. మత్తు పదార్థాలు సేవించిన వారిని వారి యూరిన్ ను టెస్ట్ చేసి నిమిషాల్లో పట్టుకుంటామని, ఎవరు తప్పించుకోలేరని సిఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి,పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బొడ్డపాడు లో జైబీమ్ సంఘం 31వ వార్షికోత్సవం

- అధునాతన వైద్యం అందించనున్నారు
- హాజరు కానున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లా పలాస మండలం బొడ్డపాడు గ్రామంలోనీ జైబీమ్ సంఘం 31 వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక సభ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధునాతన వైద్యం పేదలకు అందించేందుకు వీలుగా సన్నాహాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరవుతున్నట్టు సంఘం నాయకులు కిక్కర డిల్లీ రావు అలగే పోతున పల్లి గణపతి లు తెలిపారు.. అందరూ కలిసికట్టుగా పాల్గొని విజయవంతము చేయాలని నిర్వాహకులు తెలిపారు..

# ‘ప్రజావాణి’ దరఖాస్తులను పరిష్కరించాలి

- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవిన్యూ )డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 339 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలకకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంగళవారం, నవంబర్ 11, 2025
మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



# పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య...

● తంగళ్ళపల్లి మండలంలో కలకలం...



**తంగళ్ళపల్లి ప్రజావాణి నవంబర్ 10** తంగళ్లపల్లి మండల కేంద్రంలో పెట్రోల్ పోసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. మండల కేంద్రానికి చెందిన మచ్చ జలంధర్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. మండల కేంద్రానికి చెందిన మచ్చ జలంధర్ ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది. పెట్రోల్ పోసుకున్న కారణంగా జలంధర్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుడు మచ్చ జలంధర్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి కుటుంబ సభ్యులను, స్థానికులను విచారిస్తున్నారు.?ఈ దుర్ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** చిగురుమామిడి మండలము చిన్నముల్కనూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పైడిపెల్లి చంద్రయ్య కుమారుని వివాహం చిన్న ముల్కనూర్ గ్రామంలోని రాజా గార్డెన్ లో సోమవారం జరిగింది. కాగా ఈ వివాహానికి మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిట్టుమల రవీందర్, చిన్న ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణు, బుర్ర పరశురామ్ గౌడ్, వెంకటేశం గౌడ్, బరిగెల సదానందం, బరిగెల మధుకర్, చిలువేరి రాజు, రాజయ్య గౌడ్, మల్లేష్ యాదవ్, వంగపల్లి సాయిలు. తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం వివాహం అడ్డుకున్న అధికారులు

● ఫంక్షన్ హాల్ కు తాళం



**తంగళ్లపల్లి ప్రజావాణి నవంబర్10** తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీలో బాల్య వివాహాన్ని ఐసిడిఎస్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అడ్డుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఇసుకొండ లక్ష్మణ్,రాజేశ్వరి దంపతుల కుమారుడుతో ఆర్ అండ్ ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామం, వేములవాడకు చెందిన మేకల రమేష్, సమ్మవ్వల కూతురుతో ఈరోజు వివాహం జరగనుంది. మరికొద్ది సేపట్లో వివాహం జరగనుండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి పెళ్లికూతురు మైనర్ అంటూ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ కు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న అధికారులు వివాహం జరుగుతున్న ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లి వివాహం జరగకుండా ఫంక్షన్ హాల్ కు తాళం వేయించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని, సౌజన్య, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ ప్రవంతి వరుడు ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. అనంతరం వివాహాన్ని నిలిపివేశారు. మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లి బాల్య వివాహాలపై అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని సందర్భంగా వారు అన్నారు.

## డాన్ బోస్కో కళాశాలలో పోటీ పరీక్షల శిక్షణ తరగతులు ప్రారంభం



**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (మన ప్రజావాణి):** సోమవారం స్థానిక డాన్ బోస్కో కళాశాల చందూర్ నందు విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయడం కోసం డాన్ బోస్కో, క్యాంటం మైండ్ ఐక్యా సంయుక్తంగా ఇఎపిసెట్, జెఇఇ, నీట్, సివిల్ఎస్, సియుఇటి, యుపిఎస్సి శిక్షణా తరగతులను రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ కుమారి వీణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయి నుండి నిరంతరం కష్ట పడినట్లయితే పోటీ పరీక్షలయందు విజయం సాధించడం సులభమవుతుంది అని, తాను కూడా క్యాంటం మైండ్ సంస్థ ద్వారా శిక్షణ పొంది అతి తక్కువ సమయంలో గ్రూప్ 1 సాధించానని మీరుకూడా క్రమశిక్షణతో నిరంతర శ్రమతో సరియైన మార్గదర్శకత్వంలో ముందుకు వెళ్లి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్, ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్, క్యాంటం మైండ్ ప్రతినిధులు అంతికే, కల్యాన్ మురళి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య శక్తికి తొలిమెట్టు - కాసాల



**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (మన ప్రజావాణి):** ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకై సమాచార హక్కు చట్టం వినియోగించుకోవాలని సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య శక్తికి తొలి మెట్టు అని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. చందూర్ పట్టణానికి చెందిన మల్లోజు కిరణ్ కుమార్ కు స.హ. చైతన్య వేదిక మునుగోడు డివిజన్ అధ్యక్షుడిగా సోమవారం నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కాసాల సూచన మేరకు ప్రజాహితం కోసమై సమాచార హక్కు చట్టం అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# లీగల్ సర్వీసు యాక్ట్ ను సేవలను కక్షిదారులు ఉపయోగించుకోవాలి

● కె.సురేష్, సీనియర్ సివిల్ జడ్జి.





**కోదాడ నవంబర్ 10, మన ప్రజావాణి** – నేషనల్లీగల్ సర్వీస్ డే సందర్భంగా ది10-11-2025న సోమవారం నాడు కోదాడ కోర్టులో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ మాట్లాడుతూ 1987లో ఏర్పడిన లీగల్ సర్వీస్ చట్టం 1995 నుంచి అమలులోకి వచ్చిందన్నారు. లీగల్ సర్వీస్ యాక్ట్ ద్వారా అందరికి సమ న్యాయం అందించడానికి, పేదలకు న్యాయాన్ని చేరువ చేయడానికి కృషి జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా అందరికీ న్యాయవిజ్ఞానం అందిస్తున్నామని, రాజీమార్గాలను, లోక్ అదాలత్ లను, మధ్యవర్తిత్వం, న్యాయ సహాయం అందించడం, పలు రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయి నుండి మండల స్థాయి వరకు లీగల్ సర్వీస్ కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాలను చేస్తున్నామని చెప్పారు. చిన్న చిన్న నేరాలల్లో జైలులలో మగ్గుతున్న ఖైదీలకు, దారిద్ర్య రేఖకు దిగువన గల పేదలకు న్యాయ రక్షణకు కల్పించడంలో న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఈ చట్టం అమలు జరుగుతూ అందరికీ న్యాయం అందేలా చేస్తున్నామన్నారు. ప్రతి నెల నవంబర్ 9న జరగాల్సిన సెలవు రోజు కావడంతో ఈ రోజు సోమవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, 1st అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి. ఉమర్, 2nd అదనపు జూనియర్ సివిల్ జడ్జి %౦౧% జకీయా సుల్తానా, సెంకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, సిలివేరు వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ సభ్యులు హుస్సేన్, నవీన్, ఎస్ వి చలం, దొడ్డ శ్రీధర్, వెంకటేశ్వర్లు, లీగల్ సర్వీస్ సిబ్బంది మౌనిక, శైలజ, పారాలీగల్ వాలంటీర్లు, అంగన్ వాడీ టీచర్లు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలు ఇంకెప్పుడు?

- ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి.
- విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల్ని సీజ్ చేయాలి.
- విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలి.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి.



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు కావస్తున్న విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల సమస్యలకు నిలయంగా మారాయని అందులో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, నేడు సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న అపాయింట్ లు ఇవ్వక సమస్యలు పరిష్కారం కావడం లేదని రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, విద్యను వ్యాపారంగా మారుస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారని. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిందని విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, లాప్టాప్ లు, ప్రతి విద్యార్థి ఇంటింటికి ఉచిత వైఫై, ఐదు లక్షల విద్య భరోసా కార్డు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలైనా ఒక్క హామీ అమలు చేయలేదని విద్యార్థులకు ఇస్తామన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సంక్షేమ హాస్టల్ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని హాస్టల్ విద్యార్థులందరికీ చలికాలం దృష్ట్యా బ్లాంకెట్స్ ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న విద్యార్థుల సమస్యల పరిష్కారం కావడం లేదని సీఎంకు విద్యారంగ సమస్యలపై కలిసి విన్నవించే పరిస్థితి లేదని విద్యాశాఖ ప్రత్యేక మంత్రి కేటాయించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, రాష్ట్రంలో నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని మణికంఠ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిత్య, బండి ప్రణయ్, తాలూక శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో 17 మంది విద్యార్థులకు అస్వస్థత

● ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆవేదన



**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజావాణి):** జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో 17 మంది విద్యార్థులకుఅస్వస్థతగాప్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘటనలతో పేద విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా, రేవంత్ ప్రభుత్వం మాత్రమొద్దు నిద్రలోఉండిజమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో 17 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్ఘటనపై కౌశిక్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది విద్యార్థులు అస్వస్థతకు గురవగా, కొంతమంది నిరపరాధ చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాద వాస్తవంవిద్యాశాఖను తన వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ విద్యార్థులప్రాణాలను బలి తీసుకుంటున్నారనిమండిపడ్డారుప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రత లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారుఇటీవల రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరువక ముందే మరో విషాదం జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారుపేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే రేవంత్ రెడ్డి తన వైఫల్యానికి నైతిక బాధ్యత వహించి తక్షణమే గురుకుల పాఠశాలలను అందుకోవాలని అని డిమాండ్ చేశారుఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేచి, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సురక్షిత భోజన వసతి, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారుపేద పిల్లల భవిష్యత్తు అంధకారంలో మునిగిపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి లేకపోతే ప్రజల తీర్పు తప్పదని" కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణ ప్రముఖ రచయిత సాహితి శిఖరం అందెశ్రీ మరణం చాలా బాధాకరం

● ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ నేత



**కోహెడ నవంబర్ 10 (ప్రజావాణి):** కోహెడ మండల కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర గవర్నర్ చే సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులో వారి నివాసంలో ఒక్కసారి అందెశ్రీ కుప్పకూలిపోవడం గాంధీ హాస్పిటల్లో వారి మరణం పట్ల ప్రజాకవి అందెశ్రీ మరణం దిగ్భ్రాంతి ఆవేదన కలిగించిందని ఆయన మరణం సాహితీ లోకానికి కాదు తెలంగాణకు తీరని ఆయన పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్యము చైతన్యాన్ని జోలించ చేసిన యోధుడని అందెశ్రీ అని అన్నారు నిత్యము పేదల పక్షాన గొంతు వినిపించే నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషిని కొనియాడారు అందెశ్రీ భౌతిక మన మధ్యల లేకపోవడం వారు రచించిన జయ జయహే తెలంగాణ గీతం నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఆయన ఆత్మ శాంతి చేకూరా లని%వంతని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని ఆయన తెలిపారు తెలంగాణ లో ప్రముఖ రచయిత సాహితీ శిఖరం అందెశ్రీ అని కొనియాడుతూ వారికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు పల్లె సుద్దులతో మొదలైన ఆయన జీవన ప్రయాణం తెలంగాణ లో ప్రముఖ రచయితగా పేరుగాంచిన మహోనుభావుడని ఆయన పేర్కొన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆయన సాహిత్యం ఎంతో గొప్పదని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గీతాన్ని జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించడం ఎంతో గొప్ప విషయమని అందెశ్రీ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ కి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల పురస్కార్ అందించిందని ఆయన సందర్భంగా తెలిపారు అందెశ్రీ రచనలు ప్రజలకు అర్థమయ్యే విధంగా ఉండేదని ఆయన ఆశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట అని వారికి ఉన్న అనుబంధాన్ని సుభాష్ చంద్ర బోస్ తెలిపారు డాక్టరేట్ సాహితి పురస్కారాలు ఎన్నో పొందారని ఆయన పేర్కొన్నారు

# యాదవులకు సముచిత స్థానం దక్కించుకునే వరకు ఉద్యమిస్తాం





● యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్



**కోరుట్ల, నవంబర్ 10(ప్రజా వాణి)** జన దామాషా ప్రకారం హక్కులు సాధించుకుని యాదవులకు సమూచిత స్థానం దక్కించుకునే వరకు ఉద్యమిస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు, మోతుకు మహేష్ యాదవ్, జంగ జలందర్ యాదవ్, లాలీ చావుల రాం చరణ్ యాదవ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం, న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం మల్లన్న పేట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం సభ్యత్వం తీసుకోగా వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్. ఈకార్యక్రమంలో, మల్లన్నపేటగ్రామ యాదవ సంఘ పెద్దమనుషులు అదరవేని మల్లయ్య, మోతుకు మల్లయ్య, మోతుకు రమేష్ కుడుకల గంగారాం, మానుక కొమురెల్లి, ఎంబ లస్మయ్య, కుడుకల గంగన్న, దాసరి గంగారాం, రాజు సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్ల

- రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజావాణి):**జమ్మికుంట మండల పరిధిలోని రైస్ మిల్లర్లు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడీని వెంటనే అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారుసోమవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారుఒక్కో సంచికి అదనంగా రెండు నుండి మూడు కిలోలు కాటా వేస్తూ, క్వింటాల్కు ఐదు నుండి 8 కిలోలను అదనంగా రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదేమని రైతులు ప్రశ్నిస్తే మీ దిక్కున చోట చెప్పుకోండని, మీ ధాన్యం మాకొద్దని ఎగతాళి చేస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారుసెంటర్ నిర్వాహకులను సైతం ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై జిల్లా విజిలెన్స్ శాఖ వెంటనే తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్.చేశారుసెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్లపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గన్నీ సంచులు తిరిగి ఇవ్వకుండా కోట్లలో



సొమ్ము చేసుకుంటున్న రైస్ మిల్లర్లపై జిల్లా కలెక్టర్ స్పందించి రికవరీ చేయాలని డిమాండ్ చేశారుఐకెపి కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తార్పాలిన్లు, మంచినీరు, దారం, గన్ని సంచులు, రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. తేమశాతంతో నిమిత్తం లేకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. గత రబీ సీజన్ సన్నధాన్యం బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆరు నెలలు గడిచిన బోనస్ గురించి ఊసే లేదన్నారు. ఈ సీజన్ లో సన్న వడ్లు అమ్ముకుంటున్న రైతులకు బోనస్ రూపాయలు



క్వింటాల్కు 500 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి సమయంలో రైతులకు అందించాల్సిన ఏ సహకారాన్నీ ఆపకూడదనీ ఆలస్యం చేయకూడదన్నారు అన్నదాతల ను నిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారురైస్ మిల్లర్ల దోపిడీపై జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ వైన్‌షాప్స్ తరలింపు కొరకు గ్రామస్తులకి అండగా జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ

**ముదిగొండ, నవంబర్ 10,మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలోని ముదిగొండ గ్రామంలో నడి ఊర్లో ఉన్న వైన్‌షాప్స్ వల్ల అది కూడా కళాశాలకు హైస్కూల్ కి దగ్గర్లో ఉండటంవల్ల , విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే రైతు పనులకు వెళ్లే మహిళలు, స్కూల్%-%కాలేజీ కి వెళ్లే విద్యార్థులు ఈ దుకాణాల పక్కనుగా వెళ్లేటప్పుడు అసౌకర్యానికి గురవుతున్నారు. అలాగే ముదిగొండ మజీద్ కి పక్కనే ఈ వైన్‌షాప్స్ ఉండటం వల్ల ముందు బాబులు మద్యం బాటిల్స్ తో మజీద్ కి ఎదురుగా ఉన్న ఖాళీ ప్లేస్ లో మద్యం సేవించడం వల్ల మజీద్‌కు వచ్చే ముస్లిం సోదరులు కూడా ఇబ్బంది పడుతున్నారుఈ నేపథ్యంలో గ్రామస్తులు, విద్యార్థులు, మజీద్ కమిటీ సభ్యులు కలిసి జాతీయ మానవ హక్కుల కమిటీ



(%చీ఼=జ%) తరపున ముదిగొండ మండల అధ్యక్షుడు మల్లారపు ఉపేందర్ ఆధ్వర్యంలో కొండపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ సీఐ రమేష్ డ్యూటీ నిమిత్తం బయట ఉండటంతో, ఫిర్యాదును ఎస్సై లతా గారికి అందజేశారు. గ్రామస్తులు వైన్‌షాప్స్‌ను ఊరి అవతలికి తరలించకపోతే భారీ స్థాయిలో ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# చరిత్రను మార్చే శక్తి - వ్యక్తి,ఆలోచనల్లోనే ఉంది.

- జిల్లా అధ్యక్షులు.డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్..

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 10:**చరిత్రను మార్చే శక్తి – వ్యక్తి, ఆలోచనల్లో నే ఉందిని జిల్లా అధ్యక్షులు.డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. మనిషి“ఆలోచనలు,ఎప్పటికప్పుడు ఉన్నతం గా దృఢంగా, విశాల దృక్పథం తో చేయకపోతే, అవి,చనిపోతాయిని అన్నారు. ఆలోచనలు చనిపోతే చరిత్ర మరణిస్తుంది. చరిత్ర మరణిస్తే సమాజం కూడా నశిస్తుంది.అని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ పేర్కొన్నారు.మన సమాజం లో పెద్ద భ్రమ ఉంది... మార్పు అంటే ఎప్పుడో .. ఎవరో..నాయకుడు వచ్చి చేస్తాడని అంటారు..కానీ నిజమైన మార్పు మొదలయ్యేది వ్యక్తి, ఆలోచనలతోనే అనే నిజాన్ని తెలుసు కోరని ఆయన జంగంపల్లి గ్రామంలో జరిగిన గువ్వ బుచ్చయ్య ముదిరాజ్,సంతాప సభలో, మాట్లాడుతూ అన్నారు. జంగంపల్లి గ్రామానికి , ముదిరాజ్ జాతి కి ,కామారెడ్డి జిల్లా ప్రజలకు ఆయన చేసిన సేవలు.. అందించిన స్ఫూర్తి యువత కు ఆదర్శనం అన్నారు. సంస్కృతి,సంస్కరణలు రెండు అవసరమే అని భుచ్చన్న,ముదిరాజ్ ఎంతో కృషి చేశారనీ



విఠల్ ముదిరాజ్ అన్నారు, భుచ్చన్న ముదిరాజ్ జీవిత ఆశయాలను కొనసాగించాలని కోరారు.మానవుడు ఆలోచన చేయక పోతే, జీవించడ మే వృథా..అని ఎందుకంటే ఆలోచనలు మానవుణ్ణి నూతన భవిష్యత్ వైపు మల్లిస్తాయనీ వివరించారు. కాలానుగుణంగామారిన,ఆలోచనలు హేతువాద భావాలు.. చరిత్ర గతిని మార్చు తాయన్నారు. మారిన చరిత్ర” సమాజాన్నీ మారుస్తుంది అని డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అభిప్రాయ పడ్డారు. మహనీయులుచెప్పినట్లుగా: మన“ఆలోచనలు, ఎప్పటికప్పుడు దృఢంగా చేయకపోతే, అవి,చనిపోతాయి. ఆలోచనలు చనిపోతే చరిత్ర మరణిస్తుంది. చరిత్ర మరణిస్తే



సమాజం కూడా నశిస్తుంది. ఇది కేవలం మాట కాదు, ఒక విప్లవ..దిశానిర్దేశం.మన ఆలోచనలే మన శక్తి,మన చైతన్యం, మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు.లి ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా బార్.అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ ముదిరాజ్ , బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గొల్లపల్లి అంజయ్య ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు, మాజీ గ్రామ అధ్యక్షులు, 4 సంఘాల అధ్యక్షులు గ్రామ పెద్దలు, రమేష్ ముదిరాజ్ నర్సింలు ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు బిబిపేట్ మండల కు చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి కోరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వర హొూండా విజేతలకు బహుమతులు అందజేత



**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (మన ప్రజావాణి):**విగ్నేశ్వర హొూండా షోరూం ఆధ్వర్యంలో దసరా దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రాండ్ లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు సోమవారం నల్గొండ హైదరాబాద్ రోడ్ లోని విగ్నేశ్వర షోరూంలో మేనేజింగ్ డైరెక్టర్ ఏచూరి ధృవకుమార్, శ్రీ హర్ష, హొూండా కంపెనీ సేల్స్ ఏరియా ఇన్చార్జ్ మనీష్ లు మొదటి బహుమతి జాన్ పాడు కు చెందిన రూపావత్ శంకర్ కు, రెండో బహుమతి మాడుగుల పల్లి మండలానికి చెందిన వేముల సతీష్, మూడవ బహుమతి చిట్యాల మండలానికి చెందిన బొల్లంపల్లి కృష్ణయ్య, నాలుగవ బహుమతి చందూరుకు చెందిన కల్లెట్ల మాధవి లకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఆంజనేయులు, విజయ, సేల్స్ మేనేజర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతనంగా హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- నాంపల్లి తాసిల్దార్ దేవ సింగ్
- హాకా సెంటర్ ఇంచార్జ్ డాక్టర్ జి ఇందిర

**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (మన ప్రజావాణి):**నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని పెద్దాపురం (ఉప్పరిగూడెం) గ్రామంలో హాకా వరి సన్నాలు ధాన్యం, వరి దొడ్లు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాంపల్లి తాసిల్దార్ దేవ సింగ్, హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ గాలెంక ఇందిర కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ



రైతులు కల్లాలలోనే వరి ధాన్యం ఆరబెట్టుకుని పేల్లలు తాలు లేకుండా ధాన్యాన్ని సెంటర్ కు తీసుకురావాలన్నారు. నాంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బండారు శివ, కోటేష్ మానిటరింగ్ ఆఫీసర్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధర రూపాయలు 2389, సాధారణ రకం 2369, రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూపాయలు 500 బోనస్ ప్రకటించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో , లారీ యూనియన్ అసోసియేషన్ రాజలింగం, ఏ ఈ ఓ జగన్, డాక్టర్ జి విజయ్ కుమార్ భవాని, జి వసుంధర, బుచపమ్మ,వెంకటమ్మ, వసంత, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల నందు పనిచేస్తున్న తోటి లెక్చరర్స్ నుండి తనకు రక్షణ కల్పించాలని

- జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ కు కి ఫిర్యాదు
- తనకు ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కిన జూనియర్ లెక్చరర్ జి కవిత.

**జమ్మికుంట నవంబర్ 10, (ప్రజావాణి):**పట్టణ పరిధిలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ ఇంటర్ కళాశాల నందు గత 15 సంవత్సరాలుగా లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న జి కవిత గత కొన్ని రోజుల నుండి పి వరుణ్ ఎంపీసీ (ద్వితీయ సంవత్సరం) అను విద్యార్థి తనతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని,అతనికి కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న కొంతమంది లెక్చరర్స్ ,విద్యార్థి సంఘాల నాయకులు వత్తాసు పలుకుతున్నారని కవిత పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు పనిచేస్తున్న కవితతో వరుణ్ కుమార్ అనే విద్యార్థి దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, కాలేజీకి రెగ్యులర్గా రావాలి, హాజరు శాతం తక్కువగా ఉన్నది అన్నందుకు తన తండ్రి అయినటువంటి రాజుకి సమాచారం ఇస్తే “మావాడు రాడు అయితే ఏం చేస్తావ్ నీకు చేతనైంది చేసుకో” అని మర్యాద లేకుండా మాట్లాడారని కళాశాలలోని కొంతమంది లెక్చరర్స్ 1.విశ్వనాథ్ రెడ్డి ఫిషరీస్2. డి మహేష్ కెమిస్ట్రీ
3.పిసీమఫిజిక్స్,సహాయంతవారి సలహాలు సూచనలతో గత ఐదు రోజుల నుండి విద్యార్థి సంఘాలతో కాలేజీలోకి వచ్చి, ఎలాంటి పర్మిషన్ లేకుండా క్లాస్ రూమ్ లోకి వచ్చి తన మీద దౌర్జన్యం చేస్తున్నారన్నారు, ఇలా ఎందుకు చేస్తున్నారు అని అడిగితే నిన్ను సస్పెండ్ చేయిస్తాం అని నీ అంతు చూస్తాం నిన్ను చంపుతాం అని



బెదిరిస్తున్నారన్నారు, నిజాయితీగా నా విధులు నేను నిర్వహిస్తుంటే తోటి లెక్చరర్స్ కూడా తనకు వ్యతిరేకంగ మారి కళాశాలలో చదువుతున్నటువంటి పిల్లలను కూడా తనకు వ్యతిరేకంగా మార్చి కొన్ని సామాజిక మధ్యమాలలో తనకు వ్యతిరేకంగా వార్తలు వచ్చేలా చేశారని, అందుకుగాను జూనియర్ కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న కొంతమంది లెక్చరర్స్ విశ్వనాథ్ రెడ్డి, మహేష్ ,సీమ వీరితో తనకు ప్రాణభయం ఉందని కవిత జమ్మికుంట పోలీస్ స్టేషన్ నందు సిఐ రామకృష్ణకు ఫిర్యాదు చేస్తూ తన గోడును వెలగొచ్చుకున్నారు. కావున వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.





# హయత్ నగర్ లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కార్ఫరెన్స్ నిర్వహించిన - నారాయణ విద్యా సంస్థ



**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (మన ప్రజావాణి):**హయత్ నగర్ లో నారాయణ పాఠశాలలో ఘనంగా ఇ – కిడ్జ్ స్టూడెంట్ లెడ్ కార్ఫ్ రెన్స్ (ఎస్ ఎల్ సి) విర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.యం. గోపాల్ రెడ్డి, ఏ జి యం రవీంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సరీ పి పి 1, పి పి 2 చదివే విద్యార్థులచే వార్షిక ప్రణాళికలో భాగంగా తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను వారి ద్వారానే వాటి ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభ పాఠాలను తిలకించిన తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు. జీయం, గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు చిన్న తనంలోనే వారు చేస్తున్న అభ్యాసాన్ని వారు గుర్తించి ఆయొక్క పాఠ్యంశాలను గుర్తించడం ఎంతో అభినందనీయంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య, మానస కో. ఆర్డినేటర్ ఈ – కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ లావణ్య తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అక్రెడిటేషన్ కార్డు వుంటేనే కాదు ఐడి కార్డు వున్న జర్నలిస్టే - రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం

**కోరుట్ల,నవంబర్ 10(ప్రజా వాణి)** ప్రజలకు సమాచారం చేరవేసే విషయంలో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అక్రెడిటేషన్ పరమావధి అన్నట్లు భావించకుండా ఏదైనా సమాచార సంస్థ ఐడి కార్డు వుంటే కుడా జర్నలిస్టే అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం స్పష్టం చేశారు.జగిత్యాల పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన టిఎస్జేయూ జగిత్యాల జిల్లా నూతన కమిటీ ఏర్పాటు సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,రాష్ట్ర నాయకులు వెంకట్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులపై నిరంతరం పనిచేసే నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జగిత్యాల జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం శుభ సూచకంగా భావిస్తూ జిల్లా నూతన అధ్యక్షులుగా డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా జోరిగే శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియమిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర కమిటీ కి ధన్యవాదాలు జిల్లా అధ్యక్షులు డా



. పేట భాస్కర్,ఈసందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతం దిశగా అహర్నిశలు కష్టపడి సభ్యుల సహకారంతో యూనియన్ అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గంలో ఉపాధక్షులుగా బోనగిరి మల్లారెడ్డి, దీకొండ మురళి, తనుగుల అజయ్, సహాయ



కార్యదర్శులుగా గంగాధర్, కొయల్కర్ నరేష్, కోశాధికారిగా దొమ్మటి శశాంక్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బొమ్మెన శ్రీహరి, ఈసీ మెంబర్లుగా జెంజూరు గంగాధర్, ఆవుల చంద్రశేఖర్ సభ్యులు ప్రభాకర్, రాజేష్, పవన్ కుమార్, మేడిపల్లి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం తెలిపారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన - జిల్లా ఎస్పీ

**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (మన ప్రజావాణి):**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని



ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## ఎల్ఓసి మంజూరుకు కృషి...

● ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్


...ULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12149/CMRF-LOC/2025, Dated:10-11-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:10-11-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Nyamthabad Pushpa, S/O Rajeshwar, h.no.3-6-101, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,75,000/-(Rupees Two Lakh Seventy Five Thousand Only) to undergo PPI DDDR.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Nyamthabad Pushpa,
S/O Rajeshwar,
h.no.3-6-101, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

**కోరుట్ల,నవంబర్ 10(ప్రజా వాణి)** కోరుట్ల పట్టణానికి చెందిన నామతాబాద్ పుష్ప అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు తెలియజేయగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిమ్స్ హాస్పటల్ లోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2 లక్షల 75 వేల రూపాయల ఎల్ఓసిని వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించారు అందుకు సంబంధించిన విలువ సునీల్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఇట్టి ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్లకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

## ఆర్టీసీ కార్మికుల పని భారం తగ్గించాలి

● కండక్టర్ రిక్రూట్మెంట్ చేయాలి



**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (మన ప్రజావాణి):** ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులు జేబీఎం వచ్చిన తర్వాత కార్మికులకు పని భారం పెరిగిందని ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి అన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్ లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులు జేబీఎం వాహనాలు రావడం ద్వారా విపరీతమైన కిలోమీటర్లు పెంచి పనిగంటలు పెంచుతూ కార్మికులను మానసిక శారీరక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పని గంటలు పెరిగినవి డ్రైవర్లకు టికెట్ మిషన్లు ఇచ్చి పని చేయడం ద్వారా ఒత్తిడికి గురై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కండక్టర్ల సంఖ్య తక్కువగా ఉన్నందువలన డబల్ డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీలో కొత్తగా కండక్టర్ పోస్టులు నియమించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వారికి వెంటనే ఏ డి సి గా పదోన్నతులు కల్పించాలని, గతంలో కండక్టర్లకు జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ల కోసం ఎగ్జామ్ నిర్వహించి క్వాలిఫై చేసి పెండింగ్ లో పెట్టారు క్వాలిఫై అయిన వారందరికీ జూనియర్ అసిస్టెంట్ గా పోస్టింగ్ కల్పించాలని కోరారు. డిపో కార్యాలయాల్లో సరియైన సిబ్బంది లేకపోవడం వలన కార్మికులకు రావలసిన ఇతర సదుపాయాలు కల్పించడంలో ఆలస్యం జరుగుతుందని కాబట్టి డిపో కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజన్ అధ్యక్షులు కందుల నరసింహ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో కార్యదర్శి ఎస్.కె గులాం రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పదో తరగతి బోర్డు వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు సమయంలో వేధింపులు

● పలు ప్రైవేట్ ఉన్నత పాఠశాల ల్లో తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు






**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజావాణి):** సరస్వతి నిలయాలావ్యాపార కేంద్రలాఅమలు కాని విద్య హక్కుచట్టం. ఒక్కొక సెక్షన్ లో 50 మంది విద్యార్థులు, సరి పడలేని టీచర్లు. ప్రతి యేటా 2 సార్లు నిర్వహించని పేరెంట్ మీటింగ్స్. అసలు తెలంగాణ లో విద్య కమిషన్ వున్నదా?ప్రైవేట్ స్కూల్ ఫిజు నియంత్రన చట్టం అమలు ఏది తెలంగాణ విద్య కమిషన్ బిల్లు పాస్ కావాలంటే ఇంకెన్ని సంవత్సరాలు పడుతుంది ఇవ్వన్ని సగటు పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అడుగుతున్న ప్రశ్నలు వివరాల్లోకి వెళితేకరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని పలు ప్రైవేట్ ఉన్నత పాఠశాల ల్లో తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు ప్రతి ఏటా 15 నుంచి 20 శాతం ఫీజుల పెంచడం తో పాటు కార్పొరేట్ విద్య పేరుతో కాసుల కోసం తల్లిదండ్రులను నానాఇబ్బందులపాలుచేస్తున్నారు.ఇటీవల ఎస్ఎస్సి బోర్డు వార్షిక పరీక్షల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.పరీక్ష ఫీజు చివరి తేది నవంబర్ 13 దగ్గరికి రావడం తో ట్యూషన్ ఫీజు, ఇతరత్రా ఫీజులను ముందే తప్పనిసరిగా మొత్తం ఒకేసారి యాభై వేల కట్టిన తర్వాతే తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు పరీక్షల ఫీజు 125రూపాయలు కట్టాలని నియమాలు పెట్టడం తో తల్లిదండ్రులు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు.అసలే ఒక ప్రక్కన తుపాన్ ప్రభావం తో రైతులు తమ పంటలు దెబ్బ తిని పుట్టెడు దుఃఖం లో ఉంటే రైతు కుటుంబలకు చెందిన తల్లిదండ్రులను కూడ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.వార్షిక ఫీజు కడితే బోర్డు ఫీజు 125 రూపాయలు తీసుకుంటమని లేకపోతే బోర్డు పరీక్షలు రాయనీయమని విద్యార్థుల ను వేదిస్తున్నారని.సమస్య పై తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, వరంగల్ ఆర్.జె.డి కె.సత్యనారాయణ రెడ్డి కరీంనగర్ జిల్లా డి ఇ ఓమొండయ్య మండల విద్య శాఖ అధికారి హేమలత గార్లు ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ఒక ప్రకటన లో తెలియచేశారు.

## బాధిత కుటుంబానికి బ్రాహ్మణ సంఘము చేయూత



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస మండలము లక్షిపురము గ్రామములో అర్చకుడిగా పనిచేస్తున్న దేవరాజు పండా అనారోగ్యముతో బాధ పడుతున్నందున సోమవారము జై జగన్నాధ బ్రాహ్మణ సంఘము ఆధ్వర్యములో స్థానిక లోకనాథే శ్వర ఆలయములో అయనకు ఖర్చుల నిమిత్తము 5000 నగదు ను ఆయనకు అందజేశారు. బాధిత కుటుంబానికి కొంత మేర సహకారము అందజేశామని, భవిష్యత్తులో అవసరమైతే ఆదుకుంటామని సభ్యులు తెలిపారు. కార్యక్రమం లో జై జగన్నాధం బ్రాహ్మణ సంఘ ఆధ్యక్షుడు చంద్ర శేఖర్ తృఫీ, కార్యదర్శి బాబురావు పండా, సభ్యులు రాఘవ, శ్రీను బ్రహ్మ ఉన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో 17 మంది విద్యార్థులకు అస్వస్థత

■ నాసిరకం ఆహారం కారణంగానే ఈ ఘటన జరిగిందని తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు
■ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో
■ అధికారులు ఎం త నిర్లక్ష్యంగా
■ వ్యవహరిస్తున్నారో మరో ఘటన నిరూపించింది.





**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనం చేసిన 17 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 9 మంది బాలికలు, 8 మంది బాలురు ఉన్నారు. నాసిరకం ఆహారం కారణంగానే ఈ ఘటన జరిగిందని తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఘటన వివరాలు ఇలా ఉన్నాయిసోమవారం మధ్యాహ్నం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేసిన కొద్దిసేపటికే మొదట ముగ్గురు విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. ఆ తర్వాత మిగతా 14 మంది విద్యార్థులు కూడా కడుపు నొప్పి, వాంతులతో బాధపడటం మొదలుపెట్టారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు హుటాహుటిన అస్వస్థతకు గురైన 17 మంది విద్యార్థులను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులందరికీ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే, ఒకేసారి ఇంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో పాఠశాల వద్ద తీవ్ర ఆందోళనకర వాతావరణం నెలకొంది. తల్లిదండ్రుల ఆగ్రహం, ఆరోపణలు..అస్వస్థతకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంలో నాసిరకం గుడ్లు పెట్టడం వలనే తమ పిల్లలు అస్వస్థతకు గురయ్యారని వారు ఆరోపించారు. “నాసిరకం ఆహారం సరఫరా చేస్తున్నా కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తమ పిల్లలు ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. నాణ్యత లేని భోజనం పెడుతున్న వారిపై అలాగే దీనిని పర్యవేక్షించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.ఘటన గురించి సమాచారం అందుకున్న మండల విద్యాధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు వెంటనే ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులకు అందుతున్న చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపంపై దర్యాప్తు చేపడతామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వారు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఇలాంటి సంఘటనలు మధ్యాహ్న భోజన పథకం అమలులో పర్యవేక్షణ లోపాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు అధికారులు మరింత కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది.ఈ సంఘటనపై కేంద్రం మంత్రిబండిసంజయ్.జమ్మికుంట ప్రైమరీ స్కూల్ విద్యార్థుల పరిస్థితి పై పుడుపాయిజన్ తో ఆసుపత్రిలో చేరిన విషయమై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. కలెక్టర్ కు వారి ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పరిస్థితి బాగానే ఉందని ఆరోగ్యం నిలకడగానే ఉందని కలెక్టర్ వెల్లడించారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించాలని బండి సంజయ్ కలెక్టర్ కు సూచించారు.

## ఘనంగా ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు జన్మదిన వేడుకలు

● అనాధ,వృద్ధాశ్రమాలలో పండ్లు,నిత్యవసర సరుకుల పంపిణీ







**మేడిపల్లి నవంబర్ 10( మన ప్రజావాణి)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీల సంక్షేమ సంఘాల సమైక్య ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు 67వ జన్మదిన వేడుకలు ఫెడరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,ఫెడరేషన్ అధ్యక్షుడు అబ్రహం లింకన్,ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి,సలహాదారులు వెంకట్రావు,రామ్ చందర్, కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్త,ఇతర ఫెడరేషన్ సభ్యులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం చెంగిచెర్లలోని కరుణా సదన్ వృద్ధాశ్రమంలో పండ్లను పంపిణీ చేసి, నిత్యవసర సరుకులు అందించారు.అదేవిధంగా బోడుప్పల్ పరిధిలోని పలు అనాధాశ్రమాలలో కూడా పండ్లు నిత్యవసర సరుకులు,నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, బోడుప్పల్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూ, పార్టీలకతీతంగా బోడుప్పల్ ఫెడరేషన్ స్థాపించి అనేక సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల బోడుప్పల్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించిన మహనీయుడు డాక్టర్ రాపోలు రాములు అని రాపోలు రాములు సేవలను కొనియాడుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి,మల్లేష్,రహీమ్,పంగ రమేష్,పి ఎల్ మధుసూదన్,కట్కం రాజేష్, కొండ ఐలయ్య,ఎల్లయ్య, ఆంజనేయులు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలాస జంట పట్టణాల్లో ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్లు సంఖ్య భారీగా పెరుగుతున్నాయి

■ అవసరము లేకున్న గర్బ సంచి కోతలు పెరుగుతున్నాయి
■ అనారోగాల భారీన పడుతున్న మహిళలు
■ ఆరోగ్య శాఖ అధికారులు పర్యవేక్షణ లేదు..









**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ప్రైవేట్ ఆసుపత్రులు ల్లో అనవసర సిజేరియన్లు ఎక్కువగా జరుగుతున్నాయి .పేరుకున్న పలాస పట్టణాల్లో అవసరం లేకున్నా సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని ఇక్కడ చర్చ జరుగుతుంది.. సాధారణ డెలివరి జరగాల్సి ఉన్న అందుకు కొందరు డాక్టర్లు అందుకు వ్యతిరేకంగా విరుద్ధంగా ఆపరేషన్లు జరుగుతున్నాయని ఇక్కడ చర్చ జరుగుతుంది..గతంలో అతికొద్దిమందికి మాత్రమే సిజేరియన్ చేయాల్సిన పరిస్థితి వచ్చేది. అయితే ఇప్పుడు ప్రతి ముగ్గురిలో ఒకరికి సిజేరియన్ చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రైవేటు ఆస్పత్రులతో పోలిస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిజేరియన్లు కాస్త తక్కువే అయినప్పటికీ... గతంతో పోలిస్తే మాత్రం పెరిగాయి. దీనికి వైద్యులు అనేక కారణాలను చెబుతున్నారు. ఒకప్పుడు సాధారణ ప్రసవానికి గర్భిణి కుటుంబ సభ్యులు, బంధువులు మొగ్గు చూపించేవారు. కానీ ఇప్పుడు బిడ్డకు, తల్లికి ఇబ్బంది అవుతుందన్న భయం, ఇతర కారణాలతో సిజేరియన్ చేయాల్సిందిగా వారే అడుగుతున్నారంటున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు కూడా ఏదైనా జరిగితే విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తుందనే ఉద్దేశంతో ఏ మాత్రం ఇబ్బంది అనిపించినా సిజేరియన్‌కు మొగ్గు చూపుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ భారీ సంఖ్యలో సిజేరియన్లు పెరుగుతున్నాయి. పలాస లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో గడిచిన నాలుగేళ్లుగా పరిశీలిస్తే ప్రతి ముగ్గురు గర్భిణుల్లో ఒకరికి సిజేరియన్ చేస్తున్నారు.2021–22 ఉమ్మడి విశాఖ జిల్లాలో 63,703 ప్రసవాలు జరగ్గా.. ఇందులో 18,216 సిజేరియన్ డెలివరీలే. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 8,676, ప్రైవేటు ఆస్పత్రుల్లో 9,540 జరిగాయి. అలాగే 2022–23లో విభజిత విశాఖ జిల్లాలో 36,798 ప్రసవాలు జరగ్గా, ఇందులో సిజేరియన్లు 12,992. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 7,358, ప్రైవేటు ఆస్పత్రుల్లో 5,634 సిజేరియన్లు చేశారు. 2023–24లో 37,511 ప్రసవాలు జరగ్గా... ఇందులో 15,077 సిజేరియన్లు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 6,728, ప్రైవేటు ఆస్పత్రుల్లో 8,349 సిజేరియన్లు నిర్వహించారు. అదేవిధంగా 2024–25లో 30,832 ప్రసవాలు జరగ్గా.. వీటిలో 12,329 సిజేరియన్లు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 6,253, ప్రైవేటు ఆస్పత్రుల్లో 6,076 జరిగాయి.. నిజాలు వెలుగులోకి తేవాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

## కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో

● అయ్యప్పశబరిమల యాత్ర బస్ బుకింగ్





**కోరుట్ల,నవంబర్ 10(ప్రజా వాణి)** టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ టేకుల నరేష్ అయ్యప్ప గురుస్వామి.వారి బృందం తో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకున్నారు. కోరుట్ల డిపో మేనేజర్ గురుస్వామి వారి బృందమును గత సంవత్సరం శబరిమల యాత్ర వివరాలను అడిగినప్పుడు.వారు టీ.జి.ఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో వారి సేవలు చాలా అద్భుతమని డ్రైవర్లు కూడా చాలా మెరుగైన వారిని మరియు మంచి నాణ్యమైన బస్సును అందిస్తారని.. శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా సుఖవంతంగా ఉందని ఎటువంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చామని అందుకే ఈ సంవత్సరం కూడా టీజిఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సును శబరిమల యాత్రకు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంను ఉద్దేశించి డిపో మేనేజర్.మాట్లాడుతూ. టీజీఎస్ ఆర్టిసి 30 మంది ప్రయాణికులు ఉంటే పుణ్యక్షేత్రాల సందర్శనకు, పెళ్లిళ్లకు, విహారయాత్రలకు బస్ లను వారి వద్దకే పంపిస్తామని కావున అద్దెకు బస్ లను తీసుకోవాలని.అలాగే శబరిమల యాత్రలకు కూడా బస్ లను బుక్ చేసుకోవాలని మీకు సురక్షితమైన సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తామని మరిన్ని వివరాలకై డిపో మేనేజర్– 9959225928,STI–7382848451, బస్ పాస్ ఇంచార్జి రమేష్–9963961503 మెకానిక్ పి.ఎల్ నారాయణ –9440485576 నెంబర్లను సంప్రదించాలని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టేకుల నరేష్ గురు స్వామి,ప్రకాష్ స్వామి,నవీన్ స్వామి,పూర్ణచందర్ స్వాములు.అలాగే ఆఫీస్ సూపర్డెంట్ గంగారం, అకౌంట్స్ డిప్యూటీ సూపర్డెంట్ బాబు ట్రాఫిక్ సూపర్డెంట్ లక్ష్మయ్య , సెక్యూరిటీ హెడ్ గార్డ్ సాగర్ ,బస్ పాస్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గున్నారు

# విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

- జరిగిన సంఘటనకు బాధాకరమని,బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
- విద్యార్థులను పరామర్శించిన ఎర్రబెల్లి సంపత్ రావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు
- అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన బిజెపి నాయకులు
- జెపి మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్





**జమ్మికుంట నవంబర్ 10 (ప్రజావాణి)** :జమ్మికుంట పట్టణంలోని బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై జమ్మికుంటలోని ప్రభుత్వ దావఖానాలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు మల్లేష్ బిజెపి నాయకులతో కలిసి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, జీడి మల్లేష్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు విద్యార్థులు అస్వస్థత గురు కావడానికి ప్రధాన కారణం నాణ్యమైన ఆహారం అందించకపోవడమేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని బిజెపి నాయకులు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో మధ్యాహ్న భోజనం వండే వారికి మెస్ చార్జీలు ఇవ్వని కారణంగా వారు నాసిరకం భోజనాలు పిల్లలకు పెడుతున్నారని, విద్యార్థులు తల్లిదండ్రులు భోజనం మంచిగా లేదని నిలదీస్తే మాకు ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు సమయానికి రావడం లేదని ఇంతకుమించి మేము ఏం చేయలేమని మధ్యాహ్న భోజన వండిపెట్టే వాళ్ళు బహిరంగంగా చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరమని,విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని చురకంటించ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజనం వండి పెట్టే వారికి మెస్ బిల్లులు చెల్లించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సుచించారు. ఈరోజు జరిగిన సంఘటనకు బాధాకరమని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడిమల్లేష్, ఇల్లందకుంట మండల మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బిజెపి నాయకులు కోరే రవీందర్, పల్లపు రవి, అప్ప%శీ% మధు యాదవ్, తుడి రవిచంద్ర రెడ్డి, మోతె స్వామి, ఇటికాల సరూప, రావుల శ్రీనివాస్, మోడె%శీ% రాజు, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, దేవులపల్లి నవీన్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, పుల్లూరి ప్రశాంత్, లాకిడి, రాజు బొంతల అమరేందర్, పసుపునుటి శివ, గట్టు రాకేష్, లోకిని శివ, మిల్కూరి రాజు తదితరులు పాల్గొన్నారు

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం మేరకు ప్రభుత్వ చర్యలు

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంత్రి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కె రామకృష్ణరావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ ఖమ్మం నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి అన్నారు.ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు.తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ, నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు.వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులతో పాటు కౌలు రైతులకు ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు లో ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రారంభం కావాలసిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు పెమెంట్ త్వరితగతిన వచ్చే విధంగా యంత్రాగం పని చేయాలని ఆదేశించారు. 1.3 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని,రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉండాలని అన్నారు.ధాన్యం కొనుగోలుకు గసంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీలత,జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20 న చేనేత కార్మికుల కమిషనర్ కార్యాలయం ముందు మహా ధర్నాను జయప్రదం చేయాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్



**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (మన ప్రజావాణి):** చేనేత రుణమాఫీ చేయాలని, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20 వ తేదీన హైదరాబాదులో కమిషనర్ కార్యాలయం దగ్గర జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం అధ్యక్షతన చండూరు లో నిర్వహించిన సమావేశంలో చేనేత కార్మికుల మహా ధర్నా కరపత్రంను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత పరిశ్రమ, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలను వీధి పాలు జేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల ఋణ మాఫీ ప్రకటించి ఏడాది దాటినా లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం 48 కోట్ల రూపాయల చేనేత కార్మికుల ఋణ మాఫీ నేటి వరకు అమలు చేయలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు ఋణాలు ఇచ్చిన బ్యాంకులు రుణాలు తీసుకున్న వారి పైన ఒత్తిడి తెస్తూ వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నాయని, సహకారోద్యమం స్ఫూర్తి మంట కలిసే విధంగా 12 సంవత్సరాల నుండి చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా మరియు సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలు మాఫీ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని అన్నారు. గతంలో లేని విధంగా షరతులు విధించి చేనేత పథకాల అమలులో అవినీతికి ఆస్కారం కల్పిస్తూ చేనేత కార్మికులకు అందని ద్రాక్షలా చేయడమేనన్నది సుస్పష్టం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికైన నాటి నుండి అనేక సందర్భాలలో అనేక పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ చేనేత కార్మిక సంఘం తరపున వినతి పత్రాలు అందజేసి చర్చలు జరిపినా, అనేక సమస్యలు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయని అన్నారు. చేనేత వస్త్ర పరిశ్రమ చేనేత కార్మికుల, చేనేత పారిశ్రామిక సహకార సంఘాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కాక తప్పటం లేదని చేనేత ఋణ మాఫీ, క్యాష్ క్రెడిట్ ఋణాలను మాఫీ చేయాలని, చేనేత భరోసా అమలు చేయాలని, చేనేత వస్త్ర పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 2025 నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం, నాంపల్లి, హైదారాబాద్ దగ్గర జరిగే మహా ధర్నా లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చేనేత బంధు మిత్రులకు చేనేత వస్త్ర పరిశ్రమ శ్రేయోభిలాషులకు, చేనేత కార్మికులకు, రాజకీయ పక్షాలకు తెలంగాణా చేనేత కార్మిక సంఘం విజ్ఞప్తి చేస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చండూరు చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బొల్ల జనార్ధన్, సభ్యులు వర్కాల విజయ్ కుమార్, ఏలె గణేష్, గుంటి యాదగిరి, చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు...

- సమావేశంలో మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట..




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 10:** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని హాండే కేలూర్ మరియు కోడ్చిరా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీ వ్యతిరేక శక్తులు కొందరు ఏకమై పార్టీ ప్రతిష్టను దిగజార్చి పార్టీని చీల్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆ దుష్ట శక్తుల కుట్రలు తిప్పి కొట్టేవిధంగా మన తదుపరి కార్యాచరణ ఉండాలని క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు..అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మరియు నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు..గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నీటి సౌకర్యం,రోడ్లు,కాంపౌండ్ వాల్స్ ,పాఠశాల భవనాలు ,డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు..పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని అన్నారు..

# టిసాట్,టిఎస్ జిహెచ్ యంఏ ఆధ్వర్యంలో వార్షిక విద్యార్థుల పోటీ పరీక్షల నిర్వహణ




**చిలుకూరు నవంబర్10(మన ప్రజావాణి):** చిలుకూరు మండలంలో 6నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిసాట్,టిఎస్ జిహెచ్ యంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటిలు 2025 లలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచినారు.క్విజ్ పోటీలోబి రవి,బి.శ్రీరాం.జడ్పీహెచ్ఎస్ చిలుకూరు విద్యార్థులు. వ్యాసరచనలో సిహెచ్ నవదిప్ జడ్పీహెచ్ఎస్ బేతవోలు బి.ఐశ్వర్య జడ్పీహెచ్ఎస్ చిలుకూరు. ఉపన్యాసంలో పి.చైత్ర జడ్పీహెచ్ఎస్ చిలుకూరు బి.లక్ష్మి జడ్పీహెచ్ఎస్ బేతవోలు విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ యం.గురవయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ.కరుణాకర్ రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం

- మేడిపల్లిలో సిటీ ట్రైనింగ్ సెంటర్ శంకుస్థాపన
- పాల్గొన్న తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి, రాచకొండ సి పి సుధీర్ బాబు









**మేడిపల్లి నవంబర్ 10( మన ప్రజావాణి)** సైబర్ నేరాలను అదుపు చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పోలీసులకు అవసరమని డిజీపీ బి శివధర్ రెడ్డి అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లిలో నూతనంగా నిర్మితమవుతున్న రాచకొండ కమిషనరేట్ కార్యాలయం ఆవరణంలో సిటీ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి,రాచకొండ సి పి సుధీర్ బాబు,దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ చైర్మన్ మురళీకృష్ణ తదితరులు పాల్గొని భూమి పూజ చేశారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ సుమారు 4 కోట్ల రూపాయలతో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థ సిటీ ట్రైనింగ్ సెంటర్ ను ఆధ్యాత్మిక హంగులతో నిర్మిస్తున్నారు.ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు దొంగతనాలు,నేరాలు చేసే పద్ధతులు మారుతున్నాయని, టెక్నాలజీని ఆసరాగా చేసుకుని రోజురోజుకు సైబర్ క్రైమ్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులకు ఆధునిక సౌకర్యాలతో అత్యాధునిక పరిజ్ఞానంతో శిక్షణ ఇచ్చేందుకు సిటీ ట్రైనింగ్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం దివిస్ లేబరేటరీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ వంతు సామాజిక బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ప్రజల సంక్షేమమే పరమావధిగా, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని సౌకర్యాలతో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం తమ యొక్క అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్

- స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటిన



**జమ్మికుంట నవంబర్ పది (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఉన్నతాధికారులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందు విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమని వారికి మంచి వైద్య చికిత్స అందించాలని, వారి ఆరోగ్యం పట్ల అధికారులు ఎప్పటికి అప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉందని నిర్ధారణ అయితే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదన్నారు.ద

# ఆటో యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులుగా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

- అధ్యక్షునిగా రాచపల్లి నాగరాజ్ ఉపాధ్యక్షుడిగా రామ్
- కాంగ్రెస్ నాయకులు రాచపల్లి రమేష్





**జమ్మికుంట నవంబర్ 10 ప్రజావాణి:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోనిబిజిగిరి షరీఫ్ గ్రామ ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా రాచపల్లి నాగరాజ్ ఉపాధ్యక్షుడిగా రామ్ వంశీ ఆటో యూనియన్ సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమాల్లోరాచపల్లి నాగరాజ్ ప్రెసిడెంట్ఆటో యూనియన్ బిజిగిరిషరీఫ్. హైమద్. శ్యామ్ .యాకూబ్ .దాసరపు. సదయ్య .శ్రీనివాస్ .హబీబ్. తిరుపతి మల్లయ్య .కుమార్ మల్లికార్జున్. రఫీ.సుమన్. రమేష్. జాకీర్, రమేష్.. ఇర్ఫాన్. శివ. టి రామ్. ఆలిం. జానీ. ఎర్ర రాజేష్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు: తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ ప్రజా నాట్యమండలి కరీంనగర్ జిల్లా కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని , తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ"ను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు.'జయ జయహే తెలంగాణ' అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ప్రశంసించారు. ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు.జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు.ఆయన వెంట కళాకారులు బరిగేలా విజయ్,చెంచల రవి ఉన్నారు.

## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అకాల మరణం బాధాకరం

- గవ్వ వంశీధర్ రెడ్డి బి ఆర్ ఎస్.రాష్ట్ర నాయకులు

**హుస్నాబాద్ నవంబర్ 10 (ప్రజావాణి):** తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ" సృష్టికర్త, తన పాటల ప్రావిణ్యంతో తెలుగు ప్రజల గుండెల్లో ఒక సుస్థిర స్థానం సంపాదించుకున్న అందెశ్రీ అకాల మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూఅందెశ్రీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానుగవ్వ వంశీధర్ రెడ్డి బి ఆర్ ఎస్.రాష్ట్ర నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గం




## 30వ రోజుకు చేరిన బిసి ల రిలే నిరాహార దీక్షలు

- అందెశ్రీ మరణం తీరని లోటు




**షాబాద్,నవంబర్10( మన ప్రజావాణి) :** 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో షాబాద్ మండల కేంద్రంలో 30వ రోజు కుమ్మరి గూడ గ్రామపంచాయతీ రిలే నిరాహార దీక్షకు కూర్చున్నారు.అంతకుముందు రాష్ట్ర గీతం రచయిత అందెశ్రీ మరణించడంతో ఆయన చిత్ర పటానికి పూలమాలతో నివాళాలు అర్పించారు. అనంతరం కుమ్మరి గూడ గ్రామనికి చెందిన బీసీ నక్క శ్రీనివాస్ గౌడ్,రమేష్ యాదవ్ దీక్షలో కూర్చొనిమద్దతు తెలిపారు.సాధన సమితి సభ్యులు జడల రాజేందర్,రాపోలు నర్సింలు,తమ్మలి రవీందర్ మాట్లాడుతూ... ఆందెశ్రీ చనిపోవడం తిరని లోటు అని అన్నారు.42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ ఇవ్వకుంటే ఆమరణ నిరాహార దీక్షకైన సిద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు లింగం,వెంకటయ్య, రాము, గౌరీశ్వర్,కిరణ్,రవీందర్ గౌడ్,శ్రీనివాస్,కావలిమల్లేష్,అన్వర్,భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



**రాయికల్:నవంబర్ 10 (ప్రజావాణి):** రాయికల్ పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన జూపల్లి సాయి అగస్త్యన్ రావు అనే విద్యార్థి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరుగు పందెం పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ తెలిపారు. సోమవారం నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి అండర్-17 బాలుర 200 మీటర్ల పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో నిలిచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఆధార్ కు ఇకపై కొత్త యాప్.. ప్రయోజనాలివే




**భద్రాద్రి జిల్లా బ్యూరో మన ప్రజావాణి (నవంబర్ 10):** ఆధార్ కార్డును ప్రతిసారీ వెంటపెట్టుకుని వెళ్లాల్సిన పనిలేకుండా.. డిజిటల్ రూపంలో పొందే సౌలభ్యం ఇందులో ఉంటుంది. వ్యక్తిగత వివరాలతో పాటు కుటుంబ సభ్యులందరి వివరాలూ ఇందులో పొందవచ్చు. వీటితో పాటు ఫేస్ అథంటికేషన్ ఫీచర్ ఇందులో అదనం. ఆధార్‌లో పొందుపరిచిన అన్ని వివరాలు కాకుండా ఎదుటివారు ఏవైతే వివరాలు అడిగారో వాటిని మాత్రమే విడిగా షేర్ చేస్కోవడానికి ఈ యాప్ అత్యంత అనుకూలం. వీటన్నిటికీ లాక్ ఫీచర్ కూడా ఉంటుంది. అంతేకాకుండా ఆధార్ డేటాను చివరిసారిగా ఎక్కడ వినియోగించామో సులభంగా తెలుసుకోవడంతో పాటు లాకింగ్, అన్‌లాక్ సదుపాయం కూడా కల్పించారు.ఉపయోగించే విధానం..ముందుగా.. అండ్రాయిడ్ యూజర్లు ప్లేస్టోర్ నుంచి, ఐఫోన్ యూజర్లు యాపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌నకు సంబంధించి అవసరమైన అనుమతులు ఇవ్వాలి. తర్వాత టర్మ్స్ అండ్ కండిషన్స్ ను యాక్సెప్ట్ చేయాలి. ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌ను అందులో ఎంటర్ చేయాలి. దీంతో ఫోన్ నంబర్ వెరిఫికేషన్ పూర్తవుతుంది. ఆ తర్వాత ఫేస్ అథంటికేషన్ కోసం సంబంధిత రూల్స్ పరిశీలించి ఫాలో అవ్వాలి.పై వివరాలన్నీ ఎంటర్ చేశాక సెక్యూరిటీగా పిన్ సెట్ చేస్కోవాలి.

## సంచలనం కలిగించిన మన ప్రజావాణి ప్రత్యేక కథనం

- చిన్న మండవ "లంక భూములను" పరిశీలించిన మైనింగ్ అధికారులు...?
- పరిశీలించారుసరే.. ఏం తే ల్చారు..?
- కదిరిన మైనింగ్ అధికారులు సహకరించిన చింతకాని ముదిగొండ రెవిన్యూ అధికారులు..!
- రెవెన్యూ మాత్రం ముదిగొండ దండ కొనసాగింది చింతకాని..?
- వ్యవస్థలు ఆగ మా గం ఇందిరమ్మ కష్టాలు ఆ భగవంతుడికి.. ఎరుక..?
- ఇసుక డిమాండ్ తో వాగులు వంకలు సెలయేర్లు గుల్ల చేస్తున్నా అక్రమార్కులు..?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనానికి
- "కదిలిన"అధికార యంత్రాంగాలు..?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం..2







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండలం గంగాపురం రెవిన్యూ పరిధిలో కొన్ని సర్వేనెంబర్ నుండి అంతగా వ్యవసాయానికి ఆమోదం లేని భూములకు నాటి రెవెన్యూ అధికారులు కాసులకు. కక్కుర్తి పడి అడ్డగోలుగా పట్టాలు తయారుచేసిన వ్యవహారంపై మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వీరభద్రం సేకరించిన సమాచారం మేరకు సంచలన సమగ్ర వార్తా కథనం సోమవారం ప్రజావాణి తెలుగు దినపత్రికలో వెలువడిన సంగతి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులకు పాలకులకు తెలిసిందే ఈ నేపథ్యంలో జిల్లా మైనింగ్ అధికారులతో పాటు ముదిగొండ చింతకాని మండలానికి సంబంధించిన రెవెన్యూ అధికారులు లంక భూముల్లో ప్రధానంగా చింతకాని మండలం చిన్న మండవ గ్రామ రెవెన్యూ పరిధిలోని లంక భూములను పరిశీలించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 23న డిప్యూటీ సీఎం వాళ్ళు పెట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు రంగంలోకి దిగిన ఖమ్మం డివిజనల్ రెవెన్యూ అధికారి ఆగ మేఘాల మీద లంక భూములను పరిశీలించారు ఆ తరువాత కొందరి ఒత్తిడి మేడకు అవినీతికి అక్రమాలకు పాల్పడిన కొందరు అధికారుల ప్రోత్బలంతో వేరు ఉధృతంగా ప్రవహిస్తోంది సర్వే చేయడానికి సాధ్యం కాదంటూ కాలయాపన చేసినట్లు ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వీరభద్రంకు అందిన సమాచారం మేరకు సంచలన కథనం వెలువడిన సంగతితెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా మైనింగ్ అధికారులు చింతకాని ముదిగొండ మండలం కు చెందిన రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారని ఆ మేరకు ముదిగొండ చింతకాని మండలాలకు చెందిన రెవెన్యూ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లినట్లు చింతకాని రెవెన్యూ ఇన్స్పెక్టర్ 2 ఏకవీర మన ప్రజావాణి ప్రతినిధితో చెప్పారు. అనంతరం చింతకాని మండలం తాహ సిల్దార్ బాబ్జి ప్రసాద్ ను వివరణ కోరగా రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి న మాట వాస్తవమేనని అన్నారు. అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే నెంబరు గుర్తించడానికి వచ్చినట్లు తెలిసింది. ప్రతి నెల కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించిన అక్రమార్కుల వ్యవహారం తెలవనట్లుగా అధికారులు వ్యవహరించినట్లు పలువురు స్థానికులు సామాజిక కార్యకర్తలు పర్యావరణ వేత్త లు ఆరోపిస్తున్నారు.. నాటికి నిజామునవాబులు జాకీర్దారులు మున్సిపల్దారుల కాలం నుండి ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి ధరణి ఈనాటి భూభారతి చట్టాలు ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ప్రదేశాల ను గుర్తించడానికి ఆపసోపాలు పడుతున్నట్లు తెలుస్తోంది. అందుబాటులో ఉన్న రెవిన్యూ రికార్డులు ఉన్నప్పటికీ సర్వే చేశారు లేదా సరిహద్దులు నిర్ణయించారు అంటూ మరో హడావుడి చేసినట్లు పలువురు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంక భూముల్లో కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొట్టిన అక్రమార్కులు నాటి ప్రభుత్వ హయాము నుండి నేటి ప్రజా ప్రభుత్వం హయాము వరకు విచ్చలవిడిగా ఎటువంటి అనుమతు లు లేకుండా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టి రెవిన్యూ మైనింగ్ అధికారులను ప్రసన్నం చేసుకొని కోట్లు వెనకేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లంక భూముల వ్యవహారంలో సంబంధిత డివిజనల్ జిల్లా స్థాయి అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ రెవిన్యూ రికార్డులు అందుబాటులో ఉన్నప్పటికీ పెద్దగా పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.సాక్షాత్తు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించి నెలలు గడుస్తున్న సంబంధిత జిల్లా డివిజనల్ స్థాయి అధికారులు ఏరు ఉధృతి తగ్గినప్పటికీ మన ప్రజావాణి తెలుగు దినపత్రిక వార్త కథనం అందించే వరకు అధికారులు పట్టించుకోకపోవడం పట్ల చితకాని ముదిగొండ మండలాల వ్యాప్తంగా పలువురు ప్రజలు ఇందిరమ్మ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వనిబంధనలకు విరుద్ధంగా లంక భూములను హస్తగతం చేసుకొని అక్రమార్కుల ద్వారా కోట్లు గడించిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలని సాగుకు అనుకూలం లేని రెవెన్యూ భూములకు పట్టాలు చేసిన రెవెన్యూ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ను ముక్తకంఠంతో కోరుతున్నారు..

అధికారుల వివరణలు మరికొన్ని సమగ్ర వివరాలతో రేపటి కథనం 3లో వేచి చూడండి..!

## జూలూరుపాడు కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (నవంబర్ 10):** సోమవారం రోజు జూలూరుపాడులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం, రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధనేతల సిబ్బంది, విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినిస్టర్స్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (నవంబర్ 10):** సోమవారం రోజు హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల, సహకార, సంబంధిత అధికారులతో ధాన్యం, కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు,వచ్చే మూడు నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సహకార శాఖ అధికారి శ్రీనివాసరావు, డిఎం సివిల్ సప్లై త్రినాధ్ బాబు, మార్కెటింగ్ అధికారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 14నుండి టెస్ట్ సిరీస్ ప్రారంభం

- భారత్- దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్టులు
- తిరిగి జట్టులోకి రానున్న రిషబ్ పంత్



దక్షిణాఫ్రికా జట్టు భారతదేశ పర్యటనకు వస్తోంది. ఈ టూర్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనున్నారు. దక్షిణాఫ్రికా, భారత్ సిరీస్ శుక్రవారం, నవంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. ఇరు జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ఈ 14న ప్రారంభం కానుంది. భారత టెస్ట్ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో గాయం నుంచి కోలుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి రానున్నాడు. అంతకుముందు పంత్‌ను దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. పంత్ చేరికతో బ్యాటింగ్ మరింత పటిష్టం కానుంది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభమై నవంబర్ 26 వరకు జరుగుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, రెండో మ్యాచ్ గౌహతిలో జరగనుంది. భారత్- దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం ఈ టెస్ట్ మ్యాచ్ ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో రెండో మ్యాచ్ నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలోని బర్సపరా స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతుంది. భారత జట్టు ఓపెనింగ్ బాధ్యతలు మరోసారి యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భుజాలపై పడనున్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ ఇటీవల అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. స్వదేశీ పరిస్థితులలో పరుగులు చేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. ప్రారంభ ఇన్నింగ్స్ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, వైస్-కెప్టెన్ రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు స్థిరత్వంతోపాటు, దృఢత్వాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కోల్‌కతా స్పిన్-ఫ్రెండ్లీ పిచ్‌లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ బ్యాటింగ్ లైనప్ బాగా సమతుల్యంగా పరిగణిస్తున్నారు. వీరు ప్రత్యర్థి బౌలర్లకు సవాలుగా మారవచ్చు.

## సన్ రైజర్స్‌లోకి రోహిత్ శర్మ..



ఐపీఎల్ 2026 సందడి మరికొన్ని రోజుల్లో మొదలుకాబో తుంది. నవంబర్ 15లోపు అన్ని ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాలి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు.. ఇప్పుడు తమ టాప్ ప్లేయర్లను ఎక్స్ఛేంజ్ చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత హై ప్రొఫైల్ ట్రేడ్ అవుతుందంటున్నారు క్రీడా నిపుణులు. ముంబై ఇండియన్స్ ప్లేయర్ రోహిత్ శర్మ హైదరాబాద్కు.. బదులుగా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్ ముంబై ఇండియన్స్ కు మారబోతున్నట్లు నెట్టింట్లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటికైతే రెండు ఫ్రాంచైజీలు.. ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. అయితే ఇదంతా 'ఎక్స్'లో ఇండియన్ క్రికెట్ అనే అకౌంట్ నుండి వచ్చిన పోస్ట్‌తో మొదలైంది. రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ముంబై ఇండియన్స్ ఐపీఎల్‌లో ఐదుసార్లు టైటిల్స్‌ని గెలుచుకుంది. హిట్‌మ్యాన్ బ్యాటింగ్‌కు వెన్నెముక లాంటివాడు.. తనకున్న అనుభవంతో ఏ జట్టునైనా టాప్‌లో ఉంచుతాడు. రోహిత్ మరియు అభిషేక్ శర్మ కలిసి ఓపెనింగ్ చేస్తే ఐపీఎల్ రికార్డులు బద్దలవుతాయని చాలా మంది క్రికెట్ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ముంబై ఫ్యాన్స్ మాత్రం.. రోహిత్ శర్మ హైదరాబాద్ కి వెళ్తే అది తమకు పెద్ద నష్టమని బాధపడుతున్నారు. అయితే ట్రావిస్ హెడ్ కూడా చాలా దూకుడుగా ఆడగల సమర్థుడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన హెడ్.. హైదరాబాద్ తరపున కూడా గత సీజన్‌లో బలమైన ప్రదర్శన ఇచ్చాడు. ఇక ఈ ఒప్పందం జరిగితే ట్రావిస్ హెడ్ ముంబై తదుపరి కెప్టెన్ కావొచ్చని కొంతమంది అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ట్రేడ్ చేస్తే రోహిత్ శర్మ అనుభవం, అభిషేక్ శర్మ దూకుడు కలిపి బలమైన ఓపెనింగ్ లైనప్‌ను తయారు చేసుకోవచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే ఐపీఎల్ అభిమానులు డిసెంబర్ మినీ వేలం మరియు ట్రేడ్ విండో ప్రకటనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఎక్స్ఛేంజ్ పుకార్లు నిజమవుతాయా లేదా కేవలం ఊహలేనా అనేది త్వరలోనే తెలియనుంది. ఐపీఎల్ 2026కి ముందు ఈ డ్రామా అభిమానుల్ని మరింత ఆకట్టుకుంటోంది.

# రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టిన సన్‌రైజర్స్



ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తీవ్రంగా నిరాశపర్చింది. వై నాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. తమకే సాధ్యమైన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. చివర్లో పుంజుకొని హ్యాట్రిక్ విజయం సాధించినా టోర్నీలో ముందుడుగు వేయలేకపోయింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 గెలవడంతో పాటు ఓ మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్ సొంతం చేసుకొని 6వ స్థానంతో సరిపెట్టుకుంది. మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీలు తీవ్రంగా నిరాశపర్చారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, జీషన్ అన్సారీల వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. డిసెంబర్ చివరి వారంలో ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించిన మినీ వేలం జరగనుంది. నవంబర్ 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఫ్రాంచైజీలు తమ రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టాయి. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేసే ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు అభినవ్ మనోహర్, జీషన్ అన్సారీ, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను సన్‌రైజర్స్ వదులుకునే ఛాన్స్ ఉంది. ఈ ఐదుగురు ఆటగాళ్లు జట్టుకు భారంగా మారారు. రూ. 10 కోట్లు పెట్టిన కొన్న మహమ్మద్ షమీ కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్, రూ. 2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపాలు కూడా జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. ఆడమ్ జంపా ఆరంభంలోనే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. రెండు మ్యాచ్‌లు ఆడి రెండే వికెట్లు తీసాడు. పేలవ ఫామ్‌తో రాహుల్ చాహర్‌కు తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి ఒకే ఓవర్ బౌలింగ్ చేశాడు. జీషన్ అన్సారీ తన తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి సంచలన ప్రదర్శన కనబర్చినా.. ఆ తర్వాత ఆ జోరు కొనసాగించలేకపోయాడు. రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైక్‌రేట్‌తో 61 పరుగులు చేశాడుసన్‌రైజర్స్ హైదరాబాద్ వదిలేసే ఆటగాళ్ల జాబితా:మహమ్మద్ షమీ(రూ.10 కోట్లు), రాహుల్ చాహర్(రూ.3.20 కోట్లు), ఆడమ్ జంపా(రూ.2.4 కోట్లు), జీషన్ అన్సారీ(రూ.40 లక్షలు), అభినవ్ మనోహర్(రూ.3.20 కోట్లు)సన్‌రైజర్స్ రిటైన్ చేసుకునే జాబితా ఇదే:హెన్రీచ్ క్లాసెన్(రూ. 23 కోట్లు), ప్యాట్ కమిన్స్(రూ. 18 కోట్లు), ట్రావిస్ హెడ్(రూ. 14 కోట్లు), అభిషేక్ శర్మ(రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ. 8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ. 11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ. 1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కత్(రూ.1 కోటి), కమిందు మెండీస్(రూ.75 లక్షలు), అనికేత్ వర్మ(రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ. కోటి), అనికేత్ వర్మ(రూ. 30 లక్షలు), ఇషాన్ మలింగా(రూ. 1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ. 30 లక్షలు)

# రోహిత్, కోహ్లీ స్థానాలను భర్తీ చేయవచ్చు

- ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా



విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల వన్డే భవిష్యత్తుపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా తీవ్రంగా స్పందించాడు. ప్రస్తుత క్రికెట్‌లో ఎవరి స్థానాన్ని అయినా భర్తీ చేయగల ఆటగాళ్లు ఉన్నారని అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతారా లేదా అనేది అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి కూడా పెద్ద సవాలుగా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు బాగా బ్యాటింగ్ చేసి, కుర్రాళ్లకు తాము గట్టిపోటీ ఇస్తామని.. వారితో పోటీపడి పరుగులు సాధించగలమని నిరూపించుకున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ మంచి టచ్‌లో కనిపించాడు. కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌లలో డకౌటైనా.. మూడో వన్డేలో కీలక ఇన్నింగ్స్‌తో కమ్ బ్యాక్ చేశాడు. 2 సంవత్సరాల తర్వాత జరిగే ప్రపంచ కప్‌లో ఆడేందుకు వీరి స్థానంపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఒక భారత జర్నలిస్ట్‌తో ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్ వా మాట్లాడుతూ, "ఆటగాళు ళ్ళ బాధ్యత తీసుకోవాలి. ఎందుకంటే ఎవరూ ఈ ఆట కంటే పెద్దవారు కాదని అర్థం చేసుకోవాలి. మీరు మిమ్మల్ని ఆట కంటే ఎక్కువ అని భావించకూడదు. ఎవరైనా రోహిత్, కోహ్లీ స్థానాన్ని భర్తీ చేయవచ్చు. ఏ ఆటగాడు కూడా ఆటను తన ఇష్టం వచ్చినట్లు ముందుకు తీసుకెళ్లలేరని నేను నమ్ముతున్నాను. చివరికి, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ జట్టు ప్రయోజనాల కోసం నిర్ణయం తీసుకోవాలని" కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజ ఆటగాళ్లను ట్రయల్స్‌లో ఉంచలేమని అజిత్ అగార్కర్ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే మీడియా నివేదికల ప్రకారం, 2027 ప్రపంచ కప్ కోసం జట్టును ఎంపిక చేయడం కేవలం ప్రదర్శన ఆధారంగానే ఉంటుందని %దీజజ×% అధికారులు చెబుతున్నారు. రోహిత్ శర్మ ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో 202 పరుగులు చేసి రాణించాడు. తన బ్యాటింగ్ ప్రదర్శనకుగానూ రోహిత్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు. మరోవైపు, విరాట్ కోహ్లీ చివరి వన్డే మ్యాచ్‌లో 74 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చినట్లు సంకేతాలు ఇచ్చాడు. ఈ ప్రదర్శన ఆధారంగా ప్రపంచ కప్‌లో ఆడేందుకు తాను కూడా రేసులో ఉన్నానని చూపించాడు. స్టీవ్ వా మాట్లాడుతూ.. "అజిత్ అగార్కర్‌తో ఆటగాళ్లకు గుడ్ రిలేషన్ ఉంటుందని నేను ఆశిస్తున్నాను. కానీ అదే సమయంలో ఆటగాళ్లతో తగినంత దూరం పాటించాలి. అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో సమన్వయం చేసుకోవడం ముఖ్యమే. కానీ విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ ఏమను కుంటున్నారు. దేని ఆధారంగా జట్టు ఎంపిక జరుగుతుందనే విషయంపై ముందే క్లారిటీ ఇవ్వడం మంచిది. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తారో, లేక ఆ సమయంలో ఫామ్, పరుగులు చేసే తీరును పరిగణనలోకి తీసుకుంటుందో బీసీసీఐ సెలక్షన్ కమిటీ డిసైడ్ చేసుకోవాలి. ప్రతి ఒక్కరిని రీప్లేస్ చేసే సత్తా ఉన్న యువ ఆటగాళ్లు ఉన్నారని గుర్తుంచుకోవాలని" సూచించాడు.

# హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ వదిలి బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలి

- మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు



భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి, తొలిసారిగా ఐసీసీ మహిళా వన్డే వరల్డ్ కప్ 2025 టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయాన్ని యావత్ దేశం సెలబ్రేట్ చేసుకుంటున్న తరుణంలో మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెర తీశాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇకపై కెప్టెన్సీ వదిలి తన బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ 2025లో భారత్ విజయం సాధించిన తరువాత దేశమంతా ఆనందంలో మునిగి తేలుతోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా జట్టును అభినందించారు. ఈ ఉత్సవాల మధ్యే, భారత మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన ఒక వ్యాఖ్య సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు కెప్టెన్సీని వదిలిపెట్టి, తన బ్యాటింగ్‌పై, ఫీల్డింగ్‌పై పూర్తిగా దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీశాయి. శాంతా రంగస్వామి వ్యాఖ్యలపై మరో మాజీ భారత కెప్టెన్ అంజుమ్ చోప్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన అభిప్రాయాన్ని బలంగా వెల్లడించారు. "ప్రతి ప్రపంచ కప్ తరువాత ఇలాంటి వ్యాఖ్యలు రావడం సాధారణమైపోయింది. గత నాలుగైదు టోర్నమెంట్లు చూడండి, జట్టు ఓడిపోయినప్పుడు హర్మన్‌ను తొలగించాలని అంటారు. జట్టు గెలిచినప్పుడు కూడా హర్మన్‌ను తొలగించాలని అంటున్నారు" అని అంజుమ్ చోప్రా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రస్తుతం టీమిండియా విజయాన్ని సెలబ్రేట్ చేసుకునే సమయం ఇది అని, ఇలాంటి మాటలతో ఆటగాళ్ల కష్టాన్ని విస్మరించకూడదని అంజుమ్ అన్నారు. అందుకే, ఈ సమయంలో తాను దీనిపై ఎటువంటి వ్యాఖ్య చేయదల్చుకోలేదని, ఎందుకంటే అది భారత విజయాన్ని పాడుచేస్తుంది అని ఆమె పేర్కొన్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్, అంజుమ్ చోప్రా మధ్య కేవలం సహచర క్రీడాకారిణి/సీనియర్ సంబంధం మాత్రమే కాదు, అంతకు మించి బలమైన అనుబంధం ఉంది. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా హర్మన్‌ప్రీత్ తన కెరీర్ తొలి రోజుల్లో అంజుమ్ ఇచ్చిన మద్దతును బహిరంగంగా గుర్తు చేసుకున్నారు. 2007-08లో ముంబైలో జరిగిన ఛాలెంజర్ ట్రోఫీ టోర్నమెంట్‌లో అండర్-19 ప్లేయర్‌గా ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ ఎంత శక్తివంతంగా బంతిని కొట్టగలదో అప్పుడే తాను చూశానని అంజుమ్ గుర్తు చేసుకున్నారు. "అప్పుడే హర్మన్ ఒక ప్రత్యేకమైన ప్రతిభావంతు రాలని నేను గ్రహించాను" అని ఆమె అన్నారు. "హర్మన్ మ్యాచ్ విన్నర్ కాదని నేను ఒక్క క్షణం కూడా అనుకోలేదు. అందుకే నేను ఎప్పుడూ చెబుతూనే ఉంటాను, హర్మన్ మా కెప్టెన్ అయి ఉండాలి" అని అంజుమ్ చోప్రా గట్టిగా మద్దతు పలికారు.

# కోహ్లీలాగా రోహిత్ శర్మ 600 రన్స్ చేయలేదు

- టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

ఐపీఎల్ ప్రారంభానికి ఇంకా నాలుగైదు నెలల సమయం ఉన్నా ఇప్పట్నుంచే చర్చ మొదలైంది. ప్లేయర్ల ట్రేడింగ్, రిటెన్షన్, మినీ వేలం అంటూ సోషల్ మీడియాలో చర్చంతా ఐపీఎల్ గురించే నడుస్తోంది. ఏయే ప్లేయర్లు ట్రేడ్ అవుతారు ఏయే జట్లలో ఎలాంటి మార్పులు ఉంటాయో అనేది పక్కనపెడిదే, తాజాగా టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మపై కీలక కామెంట్స్ చేశాడు. 600- 700 పరుగులు కొట్టలేదు! 18ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో రోహిత్ శర్మ ఏ సీజన్‌లోనూ 600ం పరుగులు చేయలేదని కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నాడు. ఐపీఎల్‌లో అతడి కెప్టెన్సీకి, అనుభవానికి మార్కులు ఇవ్వొచ్చు. కానీ, విరాట్ కోహ్లీలాగా బ్యాటర్‌గా మాత్రం పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదని అన్నాడు. అయితే ప్రస్తుతం రోహిత్ ఫుల్ ఫిట్‌గా ఉన్నాడని, అందుకే రానున్న సీజన్‌లో మాత్రం రోహిత్ సత్తా చాటడానికే ప్రయత్నిస్తాడని తెలిపాడు. 'ఐపీఎల్‌లో రోహిత్ శర్మ ఎప్పుడు కూడా 700- 800 పరుగులు బాదలేదు. అయితే ఐపీఎల్‌లో తన అనుభవానికి, కెప్టెన్సీకి మాత్రం ఫుల్ మార్కులు ఇవ్వొచ్చు. కానీ, విరాట్ లేదా ఇతర బ్యాటర్లతో పోలిస్తే మాత్రం అతడు 600ం రన్స్ చేయలేదు. ఒక సీజన్‌లో కేవలం ఒకట్రెండు మ్యాచ్‌ల్లో రాణించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకుంటాడు. రానున్న ఐపీఎల్ సీజన్ రోహిత్‌కు ఓ పరీక్ష వంటిది. అయితే ఈసారి సత్తా చాటే ఛాన్స్ ఉంది. ఇప్పుడు రోహిత్ పరుగులు సాధించాలన్న ఆకలితో ఉన్నాడు. అందుకు తగ్గట్లే బరువు తగ్గి ఫిట్‌గా కనిపిస్తున్నాడు. ఈసారి పక్కా 600ం రన్స్ చేయాలని భావిస్తుంటాడు' అని కైఫ్ పేర్కొన్నాడు. కాగా, 2008 నుంచి రోహిత్ ప్రతీ ఐపీఎల్ సీజన్‌లో పాల్గొన్నాడు. ఇప్పటిదాకా 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 47 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రోహిత్ 2013లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆ సీజన్‌లో 19 మ్యాచ్‌ల్లో 538 రన్స్ చేశాడు. అతడి ఐపీఎల్ కెరీర్‌లో ఎక్కువ పరుగులు నమోదు చేసింది ఆ సీజన్‌లోనే. ఆ తర్వాత ఎప్పుడు కూడా 500 మార్క్ అందుకోలేదు. అలాగే ముంబయి ఇండియన్స్ జట్టుకు పేసర్ జస్ప్రీత్ బుమ్రానే కీలకం అని అన్నాడు. అతడు లేకపోతే జట్టు ఇబ్బంది పడుతుందని, బుమ్రా లేని లోటు 2025 ఐపీఎల్‌లో స్పష్టంగా కనిపించిందని తెలిపాడు. 'బుమ్రా ఎన్ని మ్యాచ్‌లు ఆడగలడు అనేది ముంబయికి అతిపెద్ద సమస్య.

# మీ ఆతిథ్యం అదుర్స్..
## ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే.
ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.






# రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

# యువ హీరో శర్వానంద్ తాజా చిత్రం బైకర్




అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

## ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల

ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు.




# దుమ్మురేపుతున్న చిరు, చరణ్‌లు
## తండ్రీకొడుకుల పోటాపోటీ పాటల డ్యాన్స్‌లు





ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట,, ÷ట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి , ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడి గా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్